RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
PUBLISHED FROM VISAKHAPATNAM
₹ : 5
CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER
Call : 9346960601
9866113513
సంపుటి : 11 సంచిక : 24 2017 ఆగస్టు 1-15 పేజీలు : 8
దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. సత్యవాక్య పోరాటంలో 11 వ. సంవత్సరం
CHRISTAVANAADU, P B NO. : 2, ADARSHNAGAR(PO), VISAKHAPATNAM - 530 040. WhatsApp : 8333012184
● www.christavanaadu.weebly.com ● www.facebook.com/christavanaadu
● christavanaadu@gmail.com ● christavanadu@gmail.com ● christavanaadu1@yahoo.co.in

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.
యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధనలు
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా,
అడిక్‌మెట్, హైదరాబాద్‌లో జరుగును.

జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్
ఇంగ్లీష్ ఆరాధన
సా॥ 4 గం॥ల నుండి 6 గం॥ల వరకు
వివరములకు :
ఆరాధన సమయము :
040-27624030
సా॥ 5గం॥ల నుండి
8.30 ని॥ల వరకు
అందరికి ఆహ్వానము
అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.



## శ్రీమంతుడు

'శ్రీమంతుడు' ఇదీ లోకాన తరచుగా వినబడే పదం. ప్రపంచ వ్యాప్త శ్రీమంతుల జాబితాలో మన వాళ్లెందరు? అన్నది అన్ని దేశాల్లోనున్న ప్రజలకు చర్చనీయాంశమే! ప్రపంచంలో కొన్ని దేశాలే గొప్పగా భాసిల్లుతున్నాయి. అత్యధిక దేశాలు అట్టడుగు స్థాయిలోనే ఉన్నాయన్నది నిజం. మన దేశాల్లాంటివి అభివృద్ధి చెందుతున్న దేశాల కోవలోనే ఉన్నాయి. ఎన్నో సంవత్సరాలుగా మనది అభివృద్ధి చెందుతున్న దేశంగానే గుర్తించబడటం వినుటే విడ్డూరం. మరి అభివృద్ధి చెందిన దేశంగా మారేదెన్నడో ఎవరికెరుక? అది మన తరంలోనే జరగాలని కోరుకుందాం. దేశాల పరిస్థితుల్లానే ప్రపంచ ప్రజల్లోను 'శ్రీమంతుల' జాబితాలో ఉన్న సంఖ్య అత్యల్పంగానే కనబడుతోంది. అందుక్కారణం.. ఆలోచనలను సక్రమంగా అమలుపరచే తెలివి, తెగింపు లేకపోవుటేనంటారు పెద్దలు.



దేన్నైనా తట్టుకోవడమే గాని..
తప్పించుకోవడం బుద్ధిలేనితనం.
- డా. గరికపాటి నరసింహారావు




మన పాపాలు క్షమించమనే ప్రార్థిస్తున్నామా? లేక ఇతరుల పాపాల్ని సహితం క్షమించగలిగే ఉన్నత స్థాయికి ఎదిగామా?
-బిషప్ ఎం.ఎ.పాల్
విశాఖపట్నం



మనకన్నా పెద్దవాళ్లంటే గౌరవం ఉండాలి. మన వయసు వాళ్లతో పోటీ ఉండాలి. మనకంటే చిన్నవాళ్ల పట్ల ప్రేమ ఉండాలి.
- తరుణ్,
'నువ్వే నువ్వే' సినిమాలో

### నంద్యాల.. 2019 ఎన్నికల

## ఫలితాన్ని నిర్ణయిస్తుందా?!



- ❐ ప్రచారంలో "సత్తా".. 'మొత్తం" చూపుతున్న తెదేపా, వైకాపా!
- ❐ యాక్టర్ల ప్రచారాలు పార్టీలకు ప్రయోజనం చేకూరుస్తాయా?!
- ❐ నంద్యాల ఓటర్ల తీర్పు ఎలా ఉండనుందో!



రాబోయే ఎన్నికలకు నంద్యాల ఎన్నికలే మెమొరాండం అంటూ పాలక ప్రతిపక్ష పార్టీల్లోనున్న అనేకులు భావిస్తున్నారు. 2019లో రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికగా నంద్యాల ఎన్నిక కనబడుతోంది. ఇరు పార్టీలు శక్తివంచన లేకుండా తమ అభ్యర్థి గెలుపుకై కృషిచేస్తున్నాయి. మధ్యలో కాంగ్రెస్ పార్టీ దూరింది. దీని వల్ల నష్టం వైకాపా కే గాని మాకేమి ఉండదంటున్నాయి తెదేపా వర్గాలు. ఏదేమైనా ఈ ఎన్నిక రాజకీయ వర్గాల్లో పలు సంచలనాలకు తెరలేపుతోందన్నది నిర్వివాదం.


ప్రొఫెసర్ పి.శామ్ కుమార్ 9 666 444 222
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటీ,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో
నిరీక్షణ టి.వి.లో ప్రతిరోజు మధ్యాహ్నం 1:30 ని॥ లకు
వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!


### విశాఖలో జనవరిలో అట్టహాసంగా ప్రారంభమైన

## రక్షణ టివి న్యూస్ చానల్ కనబడదేం?!

(తదుపరి వివరాలు సెప్టెంబర్ లో)

## కాపుల కష్టాలు కడతేరేనా!

### తెదేపా ఇకనైనా తేల్చేనా... నాన్చేనా?!



దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల్లో కాపులది నలుగుతున్న సమస్యే! ప్రతీ పార్టీ ఆ యా సమయాల్లో కాపులకు అగ్రపీఠం వేస్తామంటూ వాగ్దానం చేసి తరువాత మరచిపోవడం షరా మామూలుగానే జరుగుతోంది. దాన్ని ఇన్నాళ్లూ కాపులూ గట్టిగా పట్టించుకోలేదనే చెప్పొచ్చు. ఎందరో కాపు నాయకులు హక్కులు సాధించకుండానే కాలగర్భంలో కలిసిపోయారన్నది నిజం. అలాగే కాపులకు వాగ్దానం చేసి, దానికోసం ఓ కమీషన్‌ను వేసి, ఫండ్ ఏర్పాటుచేసి, లోన్‌లు ఇస్తున్న తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నది అంతేనిజం. కాపులకిస్తున్న లోన్‌లలో రాజకీయ ప్రమేయం, అధికారుల అలసత్వంవల్ల అవకతవకలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వాటికి తావీయ కుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! ప్రస్తుతం కాపు ఉద్యమానికి ఓ ఊపు తెచ్చింది మాత్రం ముద్రగడ పద్మనాభమే! ప్రభుత్వంతో ప్రతీదానికి ఘర్షణ వైఖరి అవలంబించకుండా కాపులకు మరింత మేలు జరిగేందుకు ఆయన మరియు నాయకులు ఎనలేని కృషి చేయాల్సిన అవసరం ఈ పరిస్థితుల్లో ఎంతైనా ఉందని పలువురు కాపులు అభిప్రాయపడుతున్నారు.



### క్రైస్తవ సంఘాల్లో ప్రెసిడెంట్, సెక్రటరీ తదితర పోస్టులకు

## 'యస్ సి'లు అనర్హులు?!

**❐ ఫ్రంట్‌లైన్ చర్చ్‌ల్లో.. వివాదాలకు కారణం సమాజంలో క్రైస్తవులుగా కాకుండా యస్ సి లు చలామణి అవుతూ.. చర్చ్‌ల్లో మాత్రం క్రైస్తవులమంటూ అగ్రపీఠాలు కోరుతున్న వారేనంటున్నారు చట్ట ప్రకారం క్రైస్తవులుగా గుర్తింపున్న యస్‌సి లు.**

సంఘాల్లో ఆధిపత్య ధోరణికై వెంపర్లాడే వారి వల్లే వివాదాలు రేగుతున్నాయి. దీనంతటికి చెక్ పెట్టాల్సిన అవసరం నేటి సంఘాల్లోనున్న విశ్వాసులకు ఎంతైనా ఉంది. దీన్ని అత్యవసర ఎజెండాగా తీసుకొని సంఘాల్ని ఓ క్రమంలో పెట్టాలన్న వాదన విశ్వాసుల్లో ఈ మధ్య కాలంలో బహుబలంగా వినబడుతోంది. ఏం జరగనుందో వేచి చూడాల్సిందే!

## వీళ్లు నాయకులా?!

హక్కుల సాధనంటూ.. నాయకుల వేషాలు ధరించుకొని **'ఇంటింటా' మరియు 'జిల్లాల్లో'** తిరగడమేగాక సంఘాల్లో నెల నెలా సొమ్ములు దండుకుంటూ, పాస్టర్లచే మెంబర్‌షిప్‌ల పేరట చందాలు వసూలు చేస్తూ తమ పబ్బం గడుపుకొనేవారు నాయకులా?! వీరు దండుకున్న సొమ్ములకు ఏనాడైనా, ఎవరికైనా లెక్కలు చెప్పగలిగారా? ఇలా అనేకరకాల చర్చలు తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవ సంఘాల్లో ఊపందుకుంటున్నాయి. మోసగాళ్లైన నాయకులెవరో, నిజాయితీగల నాయకులెవరో పరీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నది నేడన్ని సంఘాల్లో జరుగుతున్న చర్చ. అటువంటి మోసగాళ్లకు చెక్ పెట్టకపోతే సంఘాల్ని మరిన్ని రకాలుగా దోచుకునేందుకు వారి ప్రయత్నాలు సా...గుతూనే ఉంటాయన్నది అందరూ ఎరగాలి అంటూ హితవు పలుకుతున్నారెందరో.

రండి! పాల్గొనండి!! ప్రార్థించండి!!!
"యౌవనులు దేనిచేత తమ నడత శుద్ధిపరచుకొందురు? నీ వాక్యమునుబట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా?" కీర్తనలు 119:9
సి.సి. చర్చి, సి.సి.వై.యఫ్. & స్థానిక సంఘాల యౌవనస్థుల సహకారంతో...
Theme face the book
కర్నూలు యూత్ రిట్రీట్ - 2017
Theme face the book
(ఒక రోజు యౌవనస్థుల రిట్రీట్) Theme: face the book
తేది : 19-8-2017 (శనివారము)
ఉ॥ 9 గం॥ల నుండి సా॥ 5-30 గం॥ల వరకు
స్థలం : సి.సి. చర్చ్, కర్నూలు.
రిజిస్ట్రేషన్ ఫీజు : రూ. 20/- లు
గమనిక : నాన్‌లోకల్ వారికి ఫ్రీ రిజిస్ట్రేషన్

ప్రసంగీకులు :
రెవ. సి.ఎ. బెంజమిన్
National Director, FEBA Radio Bangalore.
ఆర్గనైజర్స్ :
శ్రీమతి ఇ.కె. రేచల్‌పీటర్స్, 9989253018
రెవ. పి.జె. మధుజోసఫ్, 9985539577
బ్ర॥ జెడ్. ఫిలిప్, 9441359894
బ్ర॥ పి.వి. ప్రవీణ్‌కుమార్, 8977532858
రెవ. కె. జయరాజ్, ఫీబా రేడియో, 9059129594

బైబిలు క్విజ్ నిర్వహించువారు:
బ్ర॥ ఆమీ పురుషోత్తం
Chief Operating Officer, Feba Radio Bangalore.

బాప్టిస్ట్ సంఘాల్లో.. లొల్లికి కారణం? 6 ఆలిండియా.. అంటూ బయల్దేరుతున్న నాయకులు?

బైబిల్ ( BIBLE ) అని అంటున్నారు అనేకులు! ఈ పిలుపు తప్పుకాదా?!
(వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'లో)


భార్యను విడిచినవాడు క్రైస్తవుడే కాడు!
విశ్వాసులూ ! మీ బోధకుని పరిస్థితేంటి?!
వాక్యానుసార వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో -బ్రదర్ వైకెయార్



స్వస్థతలకొరకు వెళ్లేవారు ఎక్కువైపోతున్నారు. ఆ ఉంగరం ధరించండి, ఈ ఉంగరం ధరించండి, లేక మరేదో ధరించండి అన్నవారిదగ్గరకు వెళ్లే వారిగా క్రైస్తవులూ ఉండుట బాధాకరం.

**– డా.ఎన్.జయపాల్**, చెన్నై.

## శ్రీమంతుడు



**(మొదటి పేజీ తరువాయి)** ధన సంపాదన మొదలైనప్పట్నుంచి మనిషిలో మొదలౌతుంది నేనేవిధంగానైనా అందరికంటే గొప్పోన్ని కావాలన్న ఆపేక్ష. తుదకు కొందర్లో అది స్వార్థంగాను మారుతుంది. ధనాపేక్షతో కొట్టుమిట్టాడే వారందరిలో – నేనే ప్రపంచాన గొప్పోన్ని కావాలన్న దుగ్ద కనబడుతుంది. తుదకది అతనిలోనున్న అనేక సక్రమ విషయాలను సహితం జయించేస్తుంది. ఎవరైనా ఓటమి పాలయ్యేది ఇక్కడ్నుంచే అంటారు అనుభవజ్ఞులు. మనిషి ఓటమి పాలయ్యేది ఇక్కడే. అక్కడ్నుంచి విపరీత కోర్కెలతో ఆధిపత్యానికై వెంపర్లాట. అందుకై నిరంతర పోరాటం... తుదకు?! అంతా శూన్యం!!!

శ్రీమంతులగుటను ఎవరూ తప్పుపట్టరు. అక్రమాలతో శ్రీమంతులుగా మారితేనే తప్పు. ఏ శ్రీమంతులైనా ఎన్నాళ్లో తమ స్థానాన్ని నిలుపుకోలేరు. అలా నిరంతరం 'శ్రీమంతుడు' అన్పించుకోదగిన వారు దేవుడే! ఇది దేవున్నెరిగినవారిస్తున్న సాక్ష్యం. దేవుని మించిన శ్రీమంతుడెవరు? ఆలోచించాలి! పుట్టిన తర్వాత తమవారికి అక్కరగలవేవో ఇవ్వగలరిక్కడి శ్రీమంతులు. కాని, మనం భూమిపైకి రాకముందే దాన్ని సకల ఐశ్వర్యాలతో 'సిద్ధపరచి' 'స్థిరపరచి' మనల్ని ఇక్కడికి పంపుతున్న దేవుని కంటే 'శ్రీమంతుడు' మరెవరూ ఉండరు. ఆయన స్థానాన్ని వేరొకరు ఆక్రమించలేరు. ఆయన్ని అధిగమించలేరు. ఆ స్థానం ఎప్పటికీ పదిలం.

శ్రీమంతుడైన దేవుడు మనకు 'తండ్రి' అని లోకానికి చెప్పింది యేసుక్రీస్తు. దేవుని గురించి, ఆయన ప్రేమను గురించి లోకానికి వెల్లడి చేసింది.. 'తన శరీరంలో' ఆ ప్రేమను 'సంపూర్ణంగా' చూపింది యేసుక్రీస్తే తప్ప మరెవరూ లేరన్నది చరిత్ర సాక్ష్యం.. నిరాక్షేపనీయం! యేసుక్రీస్తు దేవుని కుమారుడు. ప్రతి మనిషి భూమిపై తనవలే అనగా దేవునిలా జీవించొచ్చు అన్నది లోకానికి చూపిన మార్గదర్శి యేసుక్రీస్తు. తనతోబాటు సమస్త లోకులూ దేవుని పిల్లలే కాబట్టి వారందరూ అలానే జీవించుట దేవుని కోరికన్నది యేసు బోధల్లో సుస్పష్టం. అలా జీవించుట కష్టం అనుకుంటామేమో? అదేమంత కష్టమైనది కాదన్నది నిరూపించడానికే దేవుని కుమారుడైనా మనవలే ఓ సామాన్య మానవునిగా యేసుక్రీస్తు భూమిపై నడయాడారు. నాడున్న ఆయన శిష్యులూ అలానే జీవించారు. ప్రపంచానికి ఓ మాదిరి ఉంచి పోయారు. తమకున్నదేదీ తమది కాదనుకున్నారు. 'అక్కర'గల వారందరికీ అది చెందాలనుకున్నారు. యేసు దగ్గర వారదే చూశారు.. నేర్చుకున్నారు.. ఆచరించారు.. మిగతా లోకానికి కనబర్చారు. అందుక్కారణం – వారు శ్రీమంతుడైన దేవునికి పిల్లలు.

శ్రీమంతుడైన దేవుడు మనకోసమే భూమిపై అన్నీ చేశారు. సృష్టిలో కనిపించే కనిపించనివన్నీ మనం భూమిపై సంతోషంగా ఉండేందుకే ఏర్పాటు చేయబడ్డాయి. అన్నీ మనకిచ్చిన దేవుడే 'శ్రీమంతుడు'. లోకాన అందరూ దేవునిలా జీవనం సాగించాలని కాంక్షిస్తూ జీవించి చూపిన యేసుక్రీస్తు 'శ్రీమంతుడు'. ఆయన్ని మాదిరిగా తీసుకుని తమకివ్వబడినవేగాక తమకున్నవన్నీ 'అక్కర'గల వారందరికీ వారి వారి అక్కరల చొప్పున పంచిపెట్టి లోకానికి దైవత్వాన్ని తమలో చూపిన నాటి యేసు శిష్యులు 'శ్రీమంతులు'. **దైవాపేక్ష ముందు ధనాపేక్ష ఎలా చచ్చిపోతుందో అన్నదానికి రుజువే యేసుశిష్యుల జీవన విధానం.. చరిత్ర దానికి సాక్ష్యం.** నేడున్న మన జీవన విధానమెట్లుంది? ఆలోచించుకుందాం! లోటుపాట్లుంటే సరిచేసుకుందాం!! శ్రీమంతులంటే అందరి అభ్యున్నతి కోరేవారు అని చెప్పే పెద్దలమాట నేటి దినాల్లో ఎంతో బలంగా పనిచేయాల్సిన అవసరముంది. అపుడే మానసికంగా.. శారీరకంగా మనందరం శ్రీమంతులమవగలం.. తద్వారా శ్రీమంతుడైన దేవునికి వారసులవగలం! ఆ వారసత్వంలో జీవించిన యేసు, ఆయన శిష్యులు, వారిలా జీవించిన మరనేకులు మనకు మాదిరి ఉంచిపోయారు. అదే మాదిరి మనం కొనసాగిస్తే మన తర్వాతి తరం వారికి ఆ మాదిరినే ఉంచిపోగలం. అలా జీవనం సాగించిన ప్రతివారూ శ్రీమంతుడైన దేవునికి పిల్లలే.. శ్రీమంతులే!

## కనబడుట లేదు



ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి మా తండ్రిగారైన శ్రీ మద్దిరాల పరసయ్య గారు. ఆయన పుట్టిన తేదీ 4-3-1944. మేము విజయవాడ వాస్తవ్యులం. మునగపేట మా ఊరు. 15-07-2011న మా తండ్రిగారు విజయవాడలో ఇంటినుండి వెళ్లిపోయారు. అప్పట్నుంచీ మేము వెతుకుతూనే ఉన్నాం. ఆయన మీలో ఎవరికైనా, ఎక్కడైనా కనబడితే వెంటనే మాకు తెలియజేస్తారని ఆశిస్తున్నాం. ఉద్యోగరీత్యా మేము విశాఖపట్నంలో ఉంటున్నాం. ఆయన రాకకోసం ఎదురుచూస్తూనే ఉన్నాం. ఆయన ఎక్కడున్నా వెంటనే రావాలని కోరుకుంటూ దేవున్ని ప్రార్థిస్తున్నాం. మీరూ ప్రార్థించాలని కోరుతున్నాం. నాన్నగారూ! మీరెక్కడున్నా వెంటనే తిరిగి వచ్చి మమ్మల్ని సంతోషింపజేస్తారని ఆశిస్తున్నాం.

ఇట్లు.. *మీ కుమార్తె విజయకుమారి మరియు కుటుంబీకులు.*

**అడ్రసు : శ్రీనివాస రెసిడెన్సి, టివిసి పాయింట్, ఆరిలోవ, విశాఖపట్నం - 40. ఫోన్ : 9440817655**

## Living Word Theological College

*Admissions are in progress*



**Contact for more information and for prospectus at office :**

**# 101, YMCA Complex, S.D. Road, Secunderabad - 3. T.S.**

**040-27804433**

***Director : Dr.Dhana Raju Kota***



దేవుడు మన జీవితాల్లో చిన్న చిన్న తుఫాన్లకు అనుమతి ఎందుకిస్తాడంటే – రాబోయే పెద్ద తుఫానుల్ని ఎదుర్కొనుట నేర్పేందుకే. తద్వారా విలువైన పాఠాన్ని నేర్పుతాడు. కాబట్టి ఆ యా సమయాల్లో నిబ్బరముతో నమ్మకంగా ఉండాలి. **– రెవ.డా.జోసఫ్ కిషోర్**, హైద్రాబాద్

# నీ ప్రత్యేకతను గుర్తించు



బ్రదర్ పి.ఇమ్మానుయేలు
రిటైర్డ్ ఎస్‌బిఐ మేనేజర్
విశాఖపట్నం

**ఒ**కసారి చేతి వ్రేళ్ళన్నీ కలిసి, చిటికెన వ్రేలును చులకనచేస్తూ తమ గొప్పతనాలను చెప్పుకొంటూ ఇలా మాట్లాడుకొంటు న్నాయట..

**బొటన వ్రేలు :** "ఏదైనా పట్టు కొవాలన్నా, బాణం వంటిది సంధించాలన్నా నా సహాయం లేనిదే ఏమీ చేయలేరు" అని అన్నాదట.

**చూపుడు వ్రేలు :** "ఏదైనా చూపించడానికిగాని, హెచ్చరించడానికి గాని, నన్ను ఎక్కువగా వాడుకొంటారు. ఉపాధ్యాయులు మొదలుకొని పెద్ద పెద్ద రాజకీయవేత్తల వరకు నేను లేనిదే వారి ఉపన్యాసాలు జరుగవు" అని పలికిందట.

**పెద్ద (మధ్య) వ్రేలు :** "మీ అందరి కంటే ఎత్తుగా, పెద్దగా నేనే కనబడతాను" అని చెప్పుకొందట.

బలహీన వ్రేలు : "నేను బలహీనమైన దానినైనా మంచి, మంచి విలువగల, బంగారు, వెండి వంటి విలువైన ఆభరణాలు (ఉంగరములు) నాకే ధరింపజేస్తారు" అని ప్రగల్భించిందట.


**చిటికెన వ్రేలు :** ఇలా వేటికవి తమ గొప్పలు చెప్పుకొంటూ చిటికెన వ్రేలును చూచి, చులకనగా మాట్లాడుతుంటే చిటికెనవ్రేలుకు కొంత బాధ కలిగినను అది తమాయించుకొని మెల్లగా ఇలా అన్నదట – మీరు చెప్పేదంతా నిజమే. నేను మాత్రం దేనికీ ఉపయోగపడని దానిలా ఉంటాను కాని ఒక విషయం మాత్రం తెలుసుకోండి. ఎవరికైనా వందనాలు చెప్పేటప్పుడు, ముఖ్యంగా ఆ దేవదేవునికి నమస్కరించినప్పుడు మీ అందరికంటే నేనే ముందుంటాను. అని సమయస్ఫూర్తిగా సమాధానం ఇచ్చిందట.

అలాగే ఈ లోకంలోని ప్రజలు వారి వారి గొప్పతనాలు చూచుకొని మురిసిపోతూ, ఇతరులను, చులకన చేయడం అలవాటైపోయింది – అయితే చేతి వ్రేళ్ళన్నిటినీ భగవంతుడు ఒకేరీతిగా చేయక, ఒక్కొక్క దానిని ఒక ప్రత్యేకమైనదిగా ఎలాగైతే చేసెనో, అలాగే మనలను కూడ ఒక్కోక్కరినీ ఒక ప్రత్యేకమైన రీతిగా చేసాడు. కాబట్టి మనకున్న స్థితినిబట్టి గర్వించకూడదు – నిరుత్సాహపడకూడదు.

*– సేకరణ బ్రదర్ పి.ఇమ్మానుయేలు*


# ప్రభుపదసేవ

**కరుణామయుడేసుని చెంతజేరి - ముకుళితహస్తములతో - శిరసువంచి**
**కృతజ్ఞతావందనముసల్పి - దానధర్మములాచరించు - ॥కరములు - కరములు॥**
**కల్వరి నాధుని ఉచిత రక్షణ సందేశమును - ఉజ్వలప్రేమను -**
**ఊరూవాడ సంచరించి సొవార్త చాటు. ॥చరణములు - చరణములు॥**
**కటిక పేదనుగాంచి - ఆదరమున - ఆశ్రయమొసంగి - కనికరమున**
**జాలి చూపెడి - ॥నయనములు - నయనములు॥**
**కలుషహరుడు - కరుణానిధి - అఘములన్నియు క్షమియించి - రక్షించునని**
**విశ్వసించి - హృదయార్పణగావించెడి - ॥హృదయం - హృదయం॥**
**కర్మపాపములన్నియు కడిగి - పరమార్థమొసగెడు - శ్రీయేసుని కొరకై**
**ఇల జీవించెడి - ॥కాయం - కాయం॥**
**కాంతి ప్రకాశిత మహిమా స్వరూపుని - ప్రతి దినం సేవించి - తరతమ భేదములేక**
**అందరి కొరకై వేడుకొనెడి - ॥ప్రార్థన - ప్రార్థన॥**



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



బ్రదర్ వైకెయార్ (హోలీ బైబ్లిసిస్ట్)

# అన్యాయం

**లో**కాన అన్యాయమంటే న్యాయము కానిదని చెబుతారు. దానివల్ల జరిగే పరిణామాలు ఒక్కొక్కరి జీవితాన ఒక్కోలా ఉంటాయి. వాటివల్ల కొందరు పాఠాలు నేర్చుకుంటే మరికొందరు ప్రతీకారేచ్ఛతో రగిలిపోతుంటారు. ఏదేమైనా 'అన్యాయం' జరిగిన వారిని చూచి సానుభూతితో స్పందించే వారు నేడెక్కువగానే ఉన్నారు. అందుకు సంతోషం. అలా స్పందించే వారెక్కువలేని రోజులు గతంలో అనేకమున్నట్లు చరిత్ర చెబుతుంది. అందుక్కారణం ఆ యా కాలాల్లో పాలకుల్లో గల వైఖరే. దాన్నెదిరించే తెగువ అప్పటి వారికి లేకపోవచ్చు. నేడు మనకట్టి స్థితిగాని పరిస్థితులుగాని లేవు. ఇందుకు నిదర్శనంగా దేశాన జరుగుతున్న సమ్మెలు, చర్చలు, దీక్షలను చూస్తున్నాం. 'అన్యాయం' జరిగిందనే విషయం బయటపడడంతోటే నాయకులు, వారి అనుచరులు, జనం వీధుల్లోకొచ్చేస్తున్నారు. గగ్గోలు పెట్టేస్తున్నారు. 'అన్యాయం' జరిగేందుకు గల కారణం ఎరిగి మరి భవిష్యత్తులో జరగకుండేట్లు ఏంచేయాలన్న దానిపై మాత్రం ఎవరూ ఏకీభవించట్లేదు. అందుకు తగ్గ చర్యలు తీసుకొనుటలో సఫలీకృతులవట్లేదు. ఈ స్థితి మారాలి. 'అన్యాయం' తెలియాలంటే ఎవరో ఒకరు దాన్ని అనుభవించాలి. మరెవ్వరూ భవిష్యత్తులో అలా అన్యాయానికి గురికారాదన్న సంకల్పంతో అందరూ ఏకీభవించాలి. అపుడే 'భావితరాలు' అన్యాయమంటే ఎంటో ఎరుగని తరాలుగా ఉంటాయి. అదే మనం మన తర్వాత తరాల వారికిచ్చే కానుక కావాలి. వారసత్వ సంపదలో ఇటువంటివెన్నో చేరాలి.

ఇక ఆధ్యాత్మికంగా చూస్తే దేవుడు దీర్ఘశాంతుడై ఎన్నో వందల సంవత్సరాలు వేచి, తమ తోటి జనాంగానికి ప్రకటించేందుకు రాజులు, యాజక, పండిత, పామరులను ఏర్పరచుకొని వారిచే తన చిత్తాన్ని వ్రాయించి భద్రపరచారు. అది నేడు మన చేతుల్లో పరిశుద్ధ గ్రంథం రూపాన ఉంది. దాన్ని చదివి గ్రహించకపోవుట, నేర్చుకొనుటకు ఉత్సుకత చూపకపోవుట, ధ్యానించకపోవుట, తదనుగుణంగా జీవించకపోవుట మరెంతో 'అన్యాయం'! అవునోకాదో ఓసారి ఆలోచించండి. దేవుడు దీర్ఘశాంతుడేగాని శాశ్వతశాంతుడు కారు. దైవోగ్రత మీదకు రాకముందే జాగ్రత్తపడి పరిశుద్ధ గ్రంథంను నేర్చుకోవాలి. తద్వారా దేవుడెట్టి మహిమ, శాంతి సమాధానాలు, ఐశ్వర్యానందాలు ఇస్తారో ప్రత్యక్షంగా జీవితాల్లో చూడగలం. ఇది నాబోటి వారనేకుల సాక్ష్యం. పరిశుద్ధ గ్రంథం ద్వారా దేవుని ఎరుగుట మనకెంతో ఆశీర్వాదం. తద్వారా మనం 'అన్యాయానికి' బహుదూరం! అందుకు 'దేవునికి స్తోత్రం'.

**(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)**

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండని కోరుతున్నాం.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



# నామకార్థానికా దేవుడు?

**త**ల్లి గర్భంనుండి బయటకు వచ్చిన బిడ్డను చూచిన వారందరూ ఆ బిడ్డ అలా ఉన్నాడు, ఇలా ఉన్నాడని అనుకొనుట చూస్తుంటాం. ఆ శిశువును ఎంతో జాగ్రత్తగా చూడాలన్న ప్రేమ కన్పరుస్తారు. భవిష్యత్‌లో ఏలోటూ లేకుండేట్లు ప్రతీ విషయంలో ఎన్నో ప్రణాళికలేస్తారన్నది జగద్విదితం. కాని ఆ శిశువుకి తన తల్లిదండ్రులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలియదు. ఆ శిశువు నవ్వుతుంటే ఆ తల్లిదండ్రులు ఎంతో మురిసిపోతుంటారు. ఆ శిశువు కోరికలను తీర్చుటకై ఎంతో ప్రయాసపడుతుంటారు. తద్వారా వారెంతో ఆనందం పొందుతుంటారు. వారి కోరికలను కూడా వదిలి వారి బిడ్డ కోరికలను తీర్చుటకు ఆరాటపడుతుంటారు. అలాగే భూమ్మీద పుట్టిన ప్రతి మనిషికి కోరికలు అనేకంగా ఉంటాయి. వాటిని పొందుటకు అనేక శ్రమలు పడుతుంటారు. అది పొందకపోతే, పొందిన వాటితోనే జీవితాన్ని గడిపేస్తారు. స్థిరపడి ఒక స్థాయికి వచ్చిన తరువాత వారికి పెళ్ళి, పిల్లలు. ఆ పిల్లలను పెంచుటలో అనేక విధములైన జాగ్రత్తలు. వారిని మంచి స్థితిలో చూడాలని ఆశలు. ఆ పిల్లలు స్థిరపడిన తరువాత వారిమీద ఆదారపడి, ఉన్న కొద్ది జీవితాన్ని జీవించటం. అటూ తరువాత వారికి మరణం సంభవించి ఈ లోకంలో తమ జీవితాన్ని చాలించి వెళ్ళిపోతారు. వారు మరణించిన తరువాత సంతాప సభలు చేస్తూ, కుటుంబ సభ్యులు రెండుమూడు రోజులు గుర్తుంచుకుంటారు. తరువాత ఎవరి పని వారిది. ఇది తరతరాలుగా జరుగుతున్నదే. ఇందుకేనా మన జన్మ? తరతరాలుగా ఇలా జీవించుటకేనా? అలా ఎన్నటికీ కాకూడదు. శిశువు పుట్టక మునుపు తల్లి గర్భంలో దేవుడే ఆధారం. బిడ్డలు పెరిగి పెద్దైన తర్వాత జీవించే జీవితంలో మాత్రం 'దేవుడు' అన్న పదానికే అనేకుల్లో చోటులేకుండుట చూస్తుంటాం. యేసుని నమ్మిన వారనేకుల్లో సహితం దేవునిపై ఆధారపడటం అంతగా కన్పడదు. నామకార్థానికే వారికి దేవుడు. ఇది దేవునిపై ఆధారపడుతూ జీవిస్తున్న వారికి కొంత బాధగా ఉంటుంది. మీరూ కూడా ఆలోచించాలి! మీ జీవితంలో 'దేవుడు' అన్న పదానికి ఎంత విలువుంచారో? ఎంత వరకు ఆధారపడ్డారో? గర్భంనుండి ఎంతో జాగ్రత్తగా బయటకు తీసిన దేవుడు మనలను జీవితాంతం జాగ్రత్తగా చూడరా? గ్రహింపులోపంవల్లే ఈ కొద్ది జీవితాన్ని గొప్పగా మలచాలని ప్రయాసపడుతూ మన:శాంతిని కోల్పోయేవారెందరో కన్పడుతుంటారు. ఇది వారి సుఖజీవనానికి వారినే ఉత్తరవాదులు చేస్తుందనుట నిజం కాదంటారా? అవుననే చెప్పాలి. ఎంత డబ్బున్నా సుఖంగా జీవిస్తున్నారని చెప్పలేరు. అన్ని ఎదుటే ఉంటాయి. గాని మన:స్ఫూర్తిగా తినలేరు. ఈలోకంలో చరస్థిరాస్తులు ఎన్నున్నా అనేకులకు వాటిని అనుభవించే అవకాశం ఉండకపోవుట చూస్తున్నాం. దానిక్కారణం ఆరోగ్యం లేక మరేదైనా కావచ్చు. ఈలోకంలో చరస్థిరాస్తులకై వెంపర్లాడనివారు దేవునిలో ఎంతో సంతోషంగా ఎదుగుతుంటారు. పైన చెప్పుకున్నట్లు అన్నీఉన్నా కూడా ఏమీ అనుభించలేనివారు తమ కున్న చరస్థిరాస్తులను దైవాశీర్వాదంగా చెప్పుకొనుట అనేక సార్లు వింటుంటాం. ఇది ఆశీర్వాదమా?! అన్నీ ఉండి అనుభవించే స్థితి లేకపోతే దానిని దేవుడు ఆశీర్వాదమనలేదు. ఏదీ లేకపోయినా కుటుంబం యావత్తూ ప్రార్థనచేస్తూ సంతోషంగా భోజనం చేయుట ఆశీర్వాదమని దేవుడు తన పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించారు. లోకంలో మన జీవన విధానం ఎలా ఉండాలోనన్నది తెలిపేందుకు అవసరమైన ప్రతీ మాట దేవుడు పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించారు. మనం వాటిని అనుసరిస్తే చాలు. మన బ్రతుకులు ఆనందంగా ఆశీర్వాదకరంగా ఉంటూ లోకస్థులకు మాదిరిగా కన్పడతాయి. ఇది క్రైస్తవులందరూ ఎరుగుట అవశ్యం.

**మీరును మీ దేవుడైన యెహోవా మిమ్మునాశీర్వదించి మీకు కలుగజేసిన మీ కుటుంబములును మీ దేవుడైన యెహోవా సన్నిధిని భోజనముచేసి మీ చేతి పనులన్నిటియందు సంతోషింపవలెను.** ★

దేవుడు ఆశీర్వదించి మనకు కలుగజేస్తున్నది కుటుంబమని పై వాక్యం నిర్ద్వంద్వంగా తెలుపుతుంది. కాబట్టి దైవాశీర్వాదమైన 'కుటుంబమును' తృణీకరించకండి. ఆశీర్వాదమంటే 'కుటుంబము.' పై వాక్యంలో వలే ఉండేందుకు కుటుంబంలో ప్రతీవారు ప్రయత్నించాలి. 'కుటుంబము' అలానే ఉండాలి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

ANDHRA PRADESH : CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

TELANGANA : CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

# క్రీస్తు యొక్క వధువు

పరిశుద్ధ గ్రంథం క్రొత్తనిబంధనలో సంఘముయొక్క ప్రారంభము మరియు దాని నిర్మాణము గూర్చి ఎంతో బాగా తెలిసుకోగలము. సంఘమనగా యేసుక్రీస్తు శరీరమైయున్నది. నీవు నేను మరియు రక్షణ పొందిన ప్రతి విశ్వాసి సంఘములో భాగముగావున్నాము. సంఘము అనేక రీతులుగా పోల్చబడి (సాదృశ్యముగా) యుండుట మనము దేవుని వాక్యములో చూడగలము.

### సంఘము యొక్క సాదృశ్యములు

క్రీస్తుశరీరము – ఎఫెసీ 1:22–23, కొలసీ 1:24
పరిశుద్ధుల సమాజము – కీర్తన 89:7
యధార్థవంతుల సభ – కీర్తన 111:1
యెహోవా నాటిన కొమ్మ – యెషయ 60:21
దేవుని సంఘము – అ.కార్య 20 : 28
జేష్టుల సంఘము – హెబ్రి 12:23
జీవము గల దేవుని సంఘము – 1 తిమోథి 3:15
జీవముగల దేవుని పట్టణము – హెబ్రి 12:22
పావురము – ప. గీ 2:14, 5:2
పరలోకమందును భూమియందును గల కుటుంబము – ఎఫెసీ 3:15
దేవుని మంద – యెహెజ్కేలు 34:15, 1 పేతురు 5:2
దేవుని కట్టడము – 1 కొరింథి 3:9
దేవుని స్వాస్థ్యము – యోవేలు 3:2, 1పేతురు 5:3
దేవుని వ్యవసాయము – 1 కొరింథి 3:9
బంగారు దీప స్తంభము – ప్రకటన 1:20
దేవుని నివాసము – ఎఫెసీ 2:22
పరలోక సంబంధమైన యెరుషలేము – గలతీ 4:26, హెబ్రి 12:22
పరిశుద్ధ స్థలము – యెషయ 57:15
గొఱ్ఱెపిల్ల భార్య – ప్రకటన 19:7, 21:9
నూతన యెరుషలేము –ప్రకటన 21:2
దేవుని ఆలయము – 1కొరింథి 3:16
ద్రాక్షావల్లి – యెహాను 15:1,2

### వధువు లేక పెళ్లికుమార్తె సాదృశ్యము

సంఘము వధువు లేక పెళ్ళికుమార్తెగా కూడా సాదృశ్యముగా ఉన్నది.

వధువు సంఘము యేసుక్రీస్తు యొక్క సారూప్యములోనికి మలచబడుటకు పిలువబడినది. ఎవరిని ముందుగా ఎరిగెనో వారు తన కుమారునితో సారుప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను –రోమా 8:29, ఎఫెసీ 4:11–13

ఏదేను వనములో దేవుడు ఆదాము కొరకు ఒక వధువును సృష్టించెను. ఆయనకు సాటియైన సహాయము కలుగజేసెను –ఆది 2:18

వధువు అనగా "సరియైనదిగా, యుక్తమైనదిగా, అమర్చబడినదిగా మరియు దత్తత చేయబడినదిగా" లమ్‌సా అనే ఇంగ్లీషు తర్జుమా తెలియజేయుచున్నది.

1. దేవుడు మరియు ఆయన ప్రజల మధ్య వైవాహిక బంధము అనేది ప్రత్యేకించి నూతన నిబంధన ఆలోచన మాత్రమే కాదు గాని ఇది పాత నిబంధనలో కూడా ప్రత్యక్షపరచబడిన ఆలోచన.

నిన్ను సృష్టించినవాడు నీకు భర్తయైయున్నాడు అని దేవుడు తన ప్రజలతో మాట్లాడుచున్నాడు – యెషయ 54:5 యెజె 62:3–5, హెూషెయ 2:19–20.

2. యేసు తనను తానే పెండ్లికుమారునిగా ప్రత్యక్షపరచుకున్నాడు.

3. బాప్తిస్మమిచ్చు యోహాను యేసుని గూర్చి చెప్పుచు పెండ్లికుమారునిగా వర్ణించెను. యోహాను 3:28–30.


బిషప్.ఎం.ఎ.పాల్

4. పవిత్రురాలైన కన్యకగా ఒక్కడే పురుషునికి అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని మిమ్మును ప్రధానము చేసితిని అని పౌలు చెప్పుచున్నాడు. 2 కొరింథి 11:2

5. చివరిగా వధువు యేసుక్రీస్తులో వివాహమైనట్లు మనము చూడగలము. ప్రకటన 19. 6–8,21:2, 9–11.

6. వధువు అన్నప్పుడు స్త్రీలు మరియు పురుషులు తికమక చెందవలసిన అవసరము లేదు. స్త్రీ మరియు పురుషులు ఇద్దరు దేవుని కుమారులుగా బైబిల్ గ్రంథములో పిలువబడుచున్నారు. దేవునితోగల సంబంధములో పురుషులు, స్త్రీ అని భేదము లేదు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరూ క్రీస్తును ధరించియున్నారు. గలతీ 3:26–28.

7. వధువు యేసుక్రీస్తును సంపూర్ణమైనదిగా అర్పించుకానినది. ఇది ఉన్నతమైన మర్మము– క్రీస్తును గూర్చియు, సంఘమును గూర్చి చెప్పబడుచున్నది.

1 కొరింథి 15 : 45–49లో ఆదాము (తప్పిపోయిన వాడు) మరియు యేసు (పరలోకమునుండి వచ్చిన రెండవ మనుష్యుడు) గూర్చిన ఉపమానము ఇయ్యబడినది. దేవుడు మొదటి ఆదాము కొరకు తగిన యుక్తమైన వధువును అనుగ్రహించెను. ఆలాగుననే ఆయన కడపటి ఆదాము అయిన యేసుక్రీస్తుకు తగిన వధువును సిద్ధపరచుచున్నాడు.

క్రీస్తు వధువు ఎవరు? క్రీస్తు యొక్క వధువని సంఘమును గూర్చి మాట్లాడినప్పుడు ఈ లోకములో జీవిస్తున్న మనము క్రీస్తు యొక్క వధువుగా ఆయనతో సంబంధము కలిగి యుండాలి. అందరూ పరలోకపు పెండ్లికుమారునితో అద్భుతమైన, అన్యోన్యమైన, సన్నిహిత సంబంధము కలిగి యుండలేరు.

1. క్రైస్తవులందరూ క్రీస్తులో వివాహము కొరకై ప్రధానము చేయబడిరి. కాని అందరూ క్రీస్తును నమ్మకముగా మరియు పరిశుద్ధమైన భక్తిలో కొనసాగలేక పోతున్నారు. కొంతమంది క్రీస్తు మీద కాకుండా ఇతర వాటి మీద వారి ఆపేక్షను పెట్టుకొనియున్నారు. అది ఆత్మీయ వ్యభిచారము. ఇది మనకు తగిన జీవితము కాదు – యాకోబు 4:4.

2. ఎల్లప్పుడు ప్రార్థన చేయుచు మెలకువగా ఉండాలి– లూకా 12:36. క్రీస్తు యొక్క వధువు మచ్చయైన, కళంకమైన లేక పరిపుర్ణంగా వుండునట్లు సిద్ధపడాలి – ఎఫెసీ 5:25–27.

3. అంత్యకాలములో సంఘము కొలబద్దతో తూచబడును. ఆ కొలబద్ద ప్రమాణ విలువ యేసుక్రీస్తు సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతగా వుండాలి. అందు కొరకే సంఘము యొక్క పరిపూర్ణత కొరకు పౌలు ప్రార్థన చేయుచున్నాడు. సంపూర్ణులై ఉండాలి అని 2 కొరింథి 13 :11లో చెప్పుచున్నాడు.

# దైవజనులు

**(గత సంచిక తరువాయి)** దైవజనుడు ఎవరినీ విమర్శించడుగాని సూటిగా గద్దిస్తాడని మనం 2 సమూయేలు 12:7:15 చదివి గమనించగలము. హిత్తీయుడగు ఊరియాను కత్తితో అమ్మోనీయులచేత చంపించి అతని భార్యయగు బత్షెబను రాజైన దావీదు సొంతము చేసికొనగా అతని యొద్దకు దేవుడైన యెహోవాచే పంపబడిన ప్రవక్తయైన సాతాను వచ్చి ఎంతగానో గద్దించెను. అయితే "నేను పాపము చేసితిన"ని దావీదు నాతానుతో అనగా "నీవు చావకుండునట్లు యెహోవా నీ పాపమును హరించెను, అయితే యీ కార్యము వలన యెహోవాను దూషించుటకు ఆయన శత్రువులకు నీవు గొప్ప హేతువు కలుగజేసితివి గనుక నీకు పుట్టిన బిడ్డ నిశ్చయముగా చచ్చున"ని నాతాను దావీదుతో చెప్పి తన యింటికి వెళ్లెను. అట్లే దైవజనుడు ఎవరి విషయంలోను కీడు తలంచడు. 1సమూయేలు 16:1 చూడగా అంతట యెహోవా సమూయేలుతో ఈలాగు సెలవిచ్చెను. –"ఇశ్రాయేలీయుల మీద రాజుగా ఉండకుండ నేను విసర్జించిన సౌలును గూర్చి నీవెంత కాలము దు:ఖింతువు? నీ కొమ్మును తైలముతో నింపుము. బేత్లెహేమీయుడైన యెష్షయి యొద్దకు నిన్ను పంపుచున్నాను, అథని కుమారులలో ఒకని (దావీదును) నేను రాజుగా నియమించుదును"


**బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల**
చర్చ్ ఆఫ్ క్రైస్ట్
చీపురుపల్లి, విజయనగరం.

ఇంకను దేవుడు తనకు అప్పగించిన పనిని కష్టమైనను శ్రమయైనను దైవజనుడు నమ్మకముగా చేయునని అపొ.కా.20:24 గమనించగా మనకు విశదమగును. "అయితే దేవుని కృపాసువార్తను గూర్చి సాక్ష్యమిచ్చుటయందు నా పరుగును, నేను ప్రభువైన యేసు వలన పొందిన పరిచర్యను తుదముట్టింపవలెనని నా ప్రాణమును నా కెంతమాత్రమును ప్రియమైనదిగా ఎంచుకొనుటలేదు."అని అపొస్తలుడైన పౌలు వివరణాత్మకంగా వ్రాసినాడు. అదే రీతిగా దైవజనుడనువాడు దేవుని చిత్తము కొరకు వేచియుండును గాని తొందరపడడు. ఉదాహరణకు ఎలీషా యిట్లనెను – "ఎవని సన్నిధిని నేను నిలువబడియున్నానో ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు, యూదా రాజైన యెహోషాపాతును నేను గౌరవముచేయని యెడల నిన్ను చూచుటకైనను లక్ష్యపెట్టుటకైనను ఒప్పకపోదును. నా యొద్దకు వీణవాయించగల యొకనిని తీసికొనిరమ్ము. వాద్యకుడొకడు వచ్చి వాయించుచుండగా యెహోవా హస్తము (=బలము)

అతని మీదికి వచ్చెను గనుక అతడు యీ మాట ప్రకటన చేసెను. యెహోవా సెలవిచ్చిన దేమనగా – గాలియేగాని, వర్షమేగాని గాక పోయినను, మీరును, మీ మందలును, మీ పశువులను త్రాగుటకు ఈ లోయ నీళ్లతో నిండును" (2రాజులు 3:14–17)

దైవజనడెపుడును చెడ్డవారిని మంచివారిగా మార్చేందుకు ప్రయాసపడును. ప్రేమచూపించును. అపొస్తలులు తిరిగి వచ్చి తాము చేసినవన్నియు ఆయనకు తెలియజేయగా, ఆయన వారిని వెంటబెట్టుకొని బేత్సయిదా అను ఊరికి ఏకాంతముగా వెళ్లెను (లూకా 9:10) అక్కడ ఆహారము దొరకని ప్రాంతములో యేసు ఐదు రొట్టెలను రెండు చేపలను తీసికొని వాటిని ఆశీర్వదించి శిష్యులచేత కూడిన జనసమూహములకు వడ్డించగా వారంతా తిని తృప్తి పొందగా పండ్రెడు గంపల నిండుగా ఆహారము మిగిలెను. అట్లే యేసు భోజన పంక్తిలో నుండిలేచి తనపై వస్త్రము అవతల పెట్టివేసి, యొక తువాలు తీసికొని నడుమునకు కుట్టుకొనెను. అంతట పళ్లెములో నీళ్లుపోసి శిష్యులపాదముల కడుగుటకును, తాను కట్టుకొనియున్న తువాలుతో తడుచుటకును మొదలు పెట్టెను (యోహాను 13:4,5) దైవజనుడు పైకి ఎవరినైన గద్దించినా, కోపపడినా తన హృదయంలో మాత్రం మానని వేదన కన్నీళ్లతో నిండియుండును. "నా జనులలో హతమైన వారిని గూర్చి నేనే దివారాత్రము కన్నీరు ఊటగాను ఉండును గాక" (యిర్మీయా 9:1)యని తండ్రియైన దేవుడు ప్రవక్తయగు యిర్మీయా చేత పలికించిన మాటలలో ఒకటి. అదే విధముగా నెహెమ్యా ప్రవక్త "ఈ మాటలు వినినప్పుడు నేను కూర్చుండి యేడ్చి కొన్ని దినములు దు:ఖముతో ఉపవాసముండి, ఆకాశమదలి దేవుని యెదుట విజ్ఞాపన చేసితిన"ని చెరపట్టబడి బహుగా శ్రమనిందలు పొందుచున్న యూదులను గూర్చి చెప్పెను (నెహెమ్యా 1:4)

దైవజనుడీలోకంతో మాత్రము ఎన్నటికిని రాజీపడడు. రాజగు దర్యావేషు కాలములో 120మంది అధిపతులపై గల ముగ్గురు ప్రధానులలో ప్రఖ్యాతిగలవాడు, అతి శ్రేష్ఠబుద్ధిగలవాడునైన దానియేలును రాజ్యమంతటిమీద నియమించవలెనని రాజు ఉద్దేశింపగా తక్కిన ప్రధానులతనిపై ఒక్క నిందయినా మోపవలెనని ఎదురుచూచి నిష్ఫలురైరి. రాజొక ఖండితమైన చట్టము స్థిరపరచి దానిని శాసనముగా చాటింపు జేయునట్లు యోచనచేసిరి. దాని ప్రకారము రాజ్యములో ఎవరును ముప్పది దినముల వరకు రాజునొద్దేగాని

దేవుని యొద్దనైనను మరే మనిషి యొద్దనైనను ఎట్టి మనవియును చేయరాదు. అట్లుకానివాడు సింహముల గుహలో పడద్రోయబడును. ఇట్టి శాసనము సంతకము చేయబడెనని దానియేలు తెలిసికొనినను ఆతడు తన యింటికి వెళ్ళి, యధాప్రకారముగా అనుదినము ముమ్మారు మోకాళ్ళూని, తన యింటిపై గది కిటికీలు యెరూషలేము తట్టునకు తెరువబడియుండగా తన దేవునికి ప్రార్థన చేయు ఆయనను స్తుతించుచు వచ్చెను" (దానియేలు 6:10). తరువాయి ఫలితము పరిశుద్ధబైబిల్ నందు దానియేలు గ్రంథము 6వ అధ్యాయంలో తెలుపబడినది. అదే విధముగా ఇండియా నుండి ఇతియోఫియా వరకు విస్తరించియున్న 127 సంస్థానముల నేలిన రాజైన అహష్వేరోషు యేలుబడిలో ఎస్తేరు పెద తండ్రి కుమారుడయిన మొర్దకై మరియు అధిపతియగు హామాను మధ్య జరిగిన కుట్ర ఫలితంగా యూదుల సంహారమునకు బదులుగా హామాను ఉరి తీయబడెను. అనగా తాను త్రవ్విన గోతిలో తనేపడినట్లు ఆతడు ఉరికొయ్యకు గురియై బలియైనాడు. దీనికి పై ఉదాహరణములో కూడా దానియేలుపై కుట్ర చేసిన వారందరూ చివరకు సింహాముల గుహలో భార్య, కుమారులతో సహా పడద్రోయబడి సింహాలపాలైరి. వారి యెముకులను సహితమవి పగుల కొరికి పొడిచేసెను. **(మిగతా వచ్చే సంచికలో)**

# తెలుసుకుందాం!

- అల్బర్ట్ ఐన్‌స్టీన్ సాపేక్ష సిద్ధాంతాన్ని (థియరీ ఆఫ్ రిలెటివిటీ) క్రీ॥శ॥ 1905 ఏప్రిల్ 11వ తేదీన ప్రతిపాదించాడు.
- అంతర్జాతీయ కార్మిక సంస్థ క్రీ॥శ॥ 1919 ఏప్రిల్ 11 తేదీన స్థాపించబడింది.
- భారతీయ కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలింది ఏప్రిల్ 11తేదీన క్రీ॥శ॥ 1964లో.
- భూమి గుండ్రంగా ఉందన్న కోపర్నికస్ సిద్ధాంతాన్ని బలపరచినందుకు గెలీలియో గెలీలీని క్రీ॥శ॥ 1633 ఏప్రిల్ 12వ తేదీన మతపెద్దలు రోమ్‌నగరంలో విచారించడం మొదలుపెట్టారు.
- క్రీ॥శ॥ 1912 ఏప్రిల్ 14వ తేదీన టైటానిక్ నౌక రాత్రి 11.40 నిమిషాలకు ఐస్‌బర్గ్‌ను ఢీ కొంది. తెల్లవారుజామున 2.20 నిమిషాలకు (ఏప్రిల్ 15తేది) పూర్తిగా మునిగింది. సుమారు 15వందల మంది చనిపోయారని అంచనా.
- టైటానిక్ దురంతం జరుగక మునుపు పద్నాలుగేళ్లక్రితం మోర్గాన్ రాబర్ట్‌సన్ ఫ్యుటిలిటీ అను నవల ఏప్రిల్ నెలలోనే వ్రాసాడు. కథాంశం.. ఒక పెద్దనౌక ఐస్‌బర్గ్‌ను ఢీకొనడం టైటానిక్ దురంతం జరిగిందీ ఏప్రిల్ నెలలోనే.
- క్రీ॥శ॥ 1867లో హిమాచల్‌ప్రదేశ్‌లో రీడ్‌వార్‌బ్లర్ పక్షిని సట్లెజ్ లోయలో కనుగొన్నారు. ఆ తర్వాత కనుమరుగైన ఈ పక్షి సుమారు 140 సంవత్సరాల తర్వాత క్రీ॥శ॥ 2006,మార్చి 8న ఫిలిఫ్‌రౌండ్ అనుశాస్త్రవేత్త థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో కనుగొన్నారు. పెద్దముక్కు ఈపక్షి కలిగి ఉండుట ప్రత్యేకత.
- క్రీ॥శ॥ 1956లో రాబర్ట్ అడ్లర్ టి.వి.రిమోట్‌ను రూపొందించారు.
- శస్త్రచికిత్స చేస్తున్నప్పుడు రోగి గనుక మరణిస్తే ఆ వైద్యుడి చేతులు నరికేసేవారట. ప్రాచీన ఈజిప్టులో.
- హైదరాబాద్ మనరాష్ట్రంలో జిల్లాలన్నింటికంటే చిన్న జిల్లా.
- దూరదర్శన్ న్యూస్ డైరెక్టర్ పట్నాల సుధాకర్ విశాఖవాసి. కాలేజీకి వెళ్ళకుండానే 76 డిగ్రీలను ఆయన సాధించారు.
- సెల్‌ఫోన్ల వినియోగంలో భారత్‌ది చైనా, అమెరికా, రష్యాల తరువాతస్థానం.
- బ్రూస్‌లీ చేసే ఫైట్స్‌లో కదలికలను సినిమాల్లో కొంత స్లోచేసి చూపించవలసివచ్చేది.
- భూకంపాలను రికార్డు చేసే సెస్మామీటర్‌ను జె.డిపర్‌బెన్, 1841లో కనిపెట్టారు.
- బాలలు "తల్లిదండ్రుల సంపద" అని షేక్స్పియర్ చెప్పారు.
- ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో చిత్రించిన అన్ని చిత్రాలలోకీ సర్వోత్కృష్టమైన "గుయెర్నికా" పెయింటింగ్ ఫాసిజపు క్రౌర్యానికి దర్పణం పట్టింది.
- ప్రపంచంలో అత్యంత పెద్ద నవలగా పేరొందిన ప్రసిద్ధ రచయిత టాల్‌స్టాయ్ రచన "సమరం -శాంతి"
- లండన్‌లో క్రికెట్ క్లబ్ 1774లో స్థాపితమైంది.


1-15 ఆగస్టు 2017
క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# అపొస్తలుల కార్యములు - ఓ వివరణ!

**3**

'అపొస్తలుల కార్యములు' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!



తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు **- ఎడిటర్.**

ప్రశ్న :- **యేసుక్రీస్తు పరిశుద్ధాత్మ కుమ్మరింపు గురించి ఎచ్చట, యేమని సూచించాడు ఈ పరిశుద్ధాత్ముని కొన్ని కార్యములు వ్రాయుము. ఈ పరిశుద్ధాత్మ పొందుకొనుటకు మనము ఏమి చేయవలెను?**

అపొ.కా. 1:1-4 నందు యేసుక్రీస్తు తన పునరుత్థానము పిమ్మట 40 దినములు తన ప్రత్యక్షతలు తన్ను ప్రేమించు వారికీ కనిపించి అనేక కార్యములు జరిగించాడు. వీటిలో కొన్ని కార్యములు..

1) తనకు సర్వాధికారము ఇయ్యబడినదని బోధించుట

2) భూమియందలి సమస్త జనులను తనకు శిష్యులుగా చేయవలెనని ఆజ్ఞాపించుట మరియు ఇతరములు.

మత్తయి 28:16-20 నందు చదువగలము మార్కు 16:15-17 నందు శిష్యులు సర్వలోకమునకు సువార్త ప్రకటింపవలెనని మరియు నమ్మిన వాని ద్వారా దేవుడు సూచక క్రియలు జరిగించుననియు మరియు ఇతరములు యేసు చెప్పుట చదువగలము.

మరియు యేసు తన పరలోక ఆరోహణమునకు ముందు అనగా ఈ 40 దినముల చివరలో, శిష్యులు యెరూషలేము నుండి వెళ్లక "తండ్రి యొక్క వాగ్దానము" అనగా పరిశుద్ధాత్మ బాప్తిస్మము గురించి వ్రాయబడిన దిగువ ప్రవచనములు మనము గమనించాలి.

1) నా వెనుక వచ్చువాడు (అనగా యేసుక్రీస్తు) పరిశుద్ధాత్మతోను అగ్నితోను బాప్తిస్మము ఇచ్చును అని బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పుట (మత్తయి 3:11, మార్కు 1:8, లూకా 3:16 యోహాను 1:33)

2) యేసుక్రీస్తు నందు విశ్వాసముంచువాని కడుపులో నుండి జీవజలములు పారును (పరిశుద్ధాత్మలో బాప్తిస్మము) యోహాను 3:38. కాని, ఈ వ్యక్తి దేవుని కొరకును మరియు పరిశుద్ధాత్మ కొరకును "దప్పిక" కలిగియుండాలి. రెండవదిగా అతడు యేసు యొద్దకు రావాలి యోహాను 7:37, మూడవదిగా "దప్పిక తీర్చుకోవాలి" అనగా యేసు ఆ ఆత్మను దయచేయునప్పుడు పూర్ణ హృదయముతో స్వీకరించాలి మరియు ఆయన ఇచ్చు పరిశుద్ధాత్మ వరములను కూడా స్వీకరించాలి అని డెక్ భక్తుడు తన బిల్ నోట్స్‌లో వ్రాసియున్నాడు.

3) యేసుక్రీస్తు ఆజ్ఞలను గైకొనుచు ఆయన యందు విశ్వాసముంచువారి జీవితములలో దేవుడు గొప్ప కార్యములు చేస్తాడు (యోహాను 14:12) అట్టి వారికి దేవుడిచ్చు ఆదరణకర్త (పరిశుద్ధాత్ముడు) తోడుగా ఉంటాడు (యోహాను 14:13-17) ఈ పరిశుద్ధాత్మ మనకు సమస్తమును బోధిస్తాడు మరియు యేసుచెప్పిన మాటలను జ్ఞాపకము చేస్తాడు. ఆయన మనలో నివశించుచు యేసును గూర్చి సాక్ష్యమిస్తాడు (యోహాను 15:26). ఆయన మనలను సర్వ సత్యములోనికి నడిపిస్తాడు, మరియు సంభవింపబోవు సంగతులను తెలియజేస్తాడు (యోహాను 16:13)

**4) పెంతెకోస్తు దినమున అపొ.కా.2:3-11 ప్రకారం పరిశుద్ధాత్మ కుమ్మరించబడగా అప్పుడు ఏమి జరిగెను?**

జవాబు : మీద గదిలో సుమారు 120 మందిపై పరిశుద్ధాత్మ కుమ్మరించబడగా పరిశుద్ధాత్ముడు వారికి వాక్ శక్తి అనుగ్రహించాడు. అప్పుడు వారంతా అన్యభాషలలో మాటలాడసాగిరి. ఆ సమయమున సుమారు 16 దేశములనుండి యెరూషలేమునకు పెంతెకోస్తు పండుగ జరుపుకొనుటకు యూదులు వచ్చియుండగా వారు తమ వివిధ దేశ భాషలలో ఈ 120 మంది దేవుని గొప్ప కార్యములు వివరించుట విని ఆశ్చర్యపడ్డారు.

5) అదివరకు ధైర్యం లేనట్టి పేతురు ధైర్యం పొందుకొని దేవుని ఆత్మ కుమ్మరింపు ప్రవచనం వాక్యములను, ఆ వాక్య భావములను వివరించగా 3000 వేల మంది వాక్యము అంగీకరించి బాప్తిస్మము పొందిరి.

**పాఠము : -** నేడును మనము ఏకమనస్సుతో, యెడతెగక పరిశుద్ధాత్మ బాప్తిస్మము కొరకు ప్రార్థించినపుడు దేవుడు మనకు ధైర్యము నిచ్చి ఆయన సాక్షిగా వాడుకుంటాడు.

6) అననీయ, సప్పీరాలు పేతురు ఎదుట అబద్ధములు పలుకగా, ఆ విషయములు పరిశుద్ధాత్ముడు పేతురుకు తెలియచేసాడు (అపొ.కా. 5:3-11) అనగా పరిశుద్ధాత్ముడు మనకు వివేచన వరము దయచేయును.

7) గారడీ సీమోను నమ్మి బాప్తిస్మము పొందాడు కానీ తానూ ఎవరిమీద చేతులుంచునో వారు పరిశుద్ధాత్మను పొందుకొనునట్టే అధికారము ఇయ్యుమని అడిగెను. అందుకు పేతురు అతనిని గద్దించెను (అపొ.కా. 8:21-24) కనుక పరిశుద్ధాత్మ పొందుకొనునట్టి వరము ద్రవ్యము ఇచ్చి సంపాదించుకొలేము కానీ దేవుని కనిపెట్టి ప్రార్థించువారికి ఆయన ఉచితముగా దయచేయునని మనము గ్రహించాలి.

ఇట్లు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిన వారి ద్వారా అనేక సూచక క్రియలు, మహత్కార్యములు జరిగించుట అపొస్తలుల కార్యములలో చదువగలము. కానీ, వారంతా ఆనాడు ప్రార్థించి పరిశుద్ధాత్మను పొందుకున్నారు.

**పాఠము :-** మనమును ప్రార్థన జీవితము జీవించిన యెడల మనలను కూడ దేవుడు యేసుక్రీస్తునకు సాక్షులుగా వాడుకుంటాడు.

## చాకిరేవు

-ఎడిటర్

# వ్యక్తి ఆరాధన

**నే**డు అనేక సంఘాల్లోను, విశ్వాసుల్లోను తండ్రియైన దేవునిని, కుమారుడైన యేసుక్రీస్తును ఆరాధించువారు తగ్గుతున్నట్లు చూడగలం. అలా అన్నందుకు కోపగించకండి. ఆ మాట సత్యదూరం కాదు. తమను నడిపే కాపర్లు లేక సువార్తికులు పేరేదైతేనేం వారిని ఆరాధించువారే ఎక్కువై పోతున్నారు. దేవునిని, యేసును ఎవరేమని విమర్శించినా వీరు పెద్దగా చలించరు. అదే వారిని నడిపే నాయకున్ని ఏమైనా అన్నారో ఇక అంతే సంగతులు! అన్న వారిపై అంతెత్తున లేస్తారు. అందులో నిజమెంత అన్న ఆలోచన కూడా రాదు వీరికి. వీరి హృదయం నిండా ఆ యా నాయకులు, కాపర్లే నిండి ఉంటారన్నది సత్యదూరం కాదు. అందువల్ల అట్టివారి హృదయాల్లో ఇక యేసుకు చోటెక్కడ? ఆలోచించాలి! పోనీ వీరి నాయకులేమైనా వీరిని బ్రతుకునంత కాలం వీరిని కాపాడగలరా? నడపగలరా? అలా నడపాలంటే వారు, వీరూ బ్రతుకుండాలిగా?! మరణం వరకు అలా వారు కలిసి జీవించుట అసాధ్యం! అదే మన సాంగత్యం జీవం గల దేవునితోనైతే.. ఆలోచించండి! దేవుడు ఎప్పుడూ అందర్నీ కాపాడగలరు కదా. మన జీవితం ముగిసేవరకు ఆయన కాపాడగలరు. మరణాంతరం కూడా ఆయన మన ఆత్మను రక్షించగలరన్న లేఖనాలే మనకెంతో ఆదరణ.. కాదంటారా? ఆలోచించండి. ఎంత గొప్పవారైనా మనల్ని ఈ లోకాన నడిపే వారు ఒకర్ని ఒకరు ఎడబాయక తప్పదు. దేవుడెన్నడు ఎడబాయడు. లోకాన నేడు అనేకులు ఆరాధించే వారి నాయకులు లేక కాపర్ల దగ్గరే కడవరకూ వారు ఉండగలరన్న గ్యారంటీ కూడా లేదు. ఏ మాత్రం తేడా వచ్చినా వారి మధ్యన విభేధాలు వచ్చి వీడుట ఖాయం. నాయకత్వ మార్పు అప్పుడు తప్పదు. ఈ లోకాన ఎలా ఉన్నా, ఎవరి చెంత ఉన్నా పరిశుద్ధ గ్రంథంలో గల లేఖనాలను ఎరుగుతూ అందరూ బలపడాల్సిందే. 'తండ్రియైన దేవుడు, కుమారుడైన యేసుక్రీస్తు వారే మన హృదయంలో నిండాలి. తద్వారా మన బ్రతుకులు పండాలి'. మీలో అనేకులు ఇప్పటికే అటువంటి వ్యక్తి ఆరాధనల్లో కొట్టుమిట్టాడుతుండవచ్చు. మీరట్టివారైతే దయచేసి అట్టి వ్యక్తి ఆరాధనను వీడండి. దేవుని శక్తినే ఆశ్రయించండి. అపుడు చూడండి ఈ లోకంలో మీ బ్రతుకులెంత విస్తరింపబడతాయో. స్వతంత్రులై దేవుని దయతో బహుగా విస్తరింపబడాలంటే.. మీరు సొంతంగా సేవలో ఫలిచాలంటే.. లేక లోకంలో ఫలించాలన్నా తగు సహాయం దేవుడే చేయగలరు. వ్యక్తులపై అభిమానం చూపండి. దురభిమానం కూడదని తెలుసుకోండి. సద్విమర్శలు చేయువారిని బట్టి సరిచేసుకోండి. మరోసారి చెప్తున్నా.. మీ నాయకులపై అభిమానం పెంచుకుంటే పర్వాలేదు. ఆ అభిమానంతో మీ బ్రతుకులను క్రీస్తుకు దూరం చేసుకోకండి సుమా! ఒకవేళ ఆ నాయకులు మిమ్మల్ని దూరం పెడితే లేక ఆ నాయకులు చనిపోతే... మీ పరిస్థితేంటి? ఒకసారి ఆలోచించండి. ఎల్లప్పుడూ జీవించే దేవునినే మీ హృదయంలోనూ, ఆలోచనల్లోనూ, ఆచరణలోనూ ఉంచుకోండి. వ్యక్తుల్ని ఆరాధించువారు దేవునిలో రాను రాను ఎదుగుదలను కోల్పోతారు. తుదకు భ్రష్టులైపోయేందుకూ ఆస్కారముందని గ్రహించండి. మీరలా ఉంటే ఇప్పటి నుండైనా మారండి. మార్పు దేవుని కిష్టం. అట్టి వారిని తదుపరి దినాల్లో బహుగా ఫలించునట్లు దేవుడు చేయ సమర్థుడు. అట్టి దేవున్నే మనం అనుదినం పరిశుద్ధ గ్రంథం ద్వారా ఎరుగుతున్నాం. ఎరిగిన దేవున్ని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు వారిని కలిగుండాలి. ఆ విషయం మన బ్రతుకుల్లో ఇతరులకు స్పష్టంగా కన్పడాలి.




**ఆగస్టు 1**

❖ క్రీ.శ. 1619లో ఉత్తర అమెరికా వర్జీనియా రాష్ట్రంలోని జేమ్స్‌టౌన్‌లోకి మొట్టమొదటిసారి కొందరు నల్లజాతి వారిని బానిసలుగా నిర్బంధించి తీసుకొచ్చారు.

❖ క్రీ.శ. 1914లో రష్యాపై జర్మనీ యుద్ధం ప్రకటించడంతో మొదటిప్రపంచ యుద్ధం ప్రత్యక్షంగా ప్రారంభమైనట్లైంది.

**ఆగస్టు 2**

❖ క్రీ.శ. 1858లో భారత్‌లో వైస్రాయి పదవి పరిచయం.

❖ క్రీ.శ. 1870 ప్రపంచపు తొలి భూగర్భరైల్వే 'టవర్ సబ్‌వే' లండన్‌లో ప్రారంభమైంది.

**ఆగస్టు 3**

❖ క్రీ.శ. 1954లో పోర్చుగీసు వారి నుంచి దాద్రానగర్ హవేలీ స్వాతంత్రం పొందింది. దానికి గుర్తుగా అక్కడ ఈ రోజును విమోచన దినోత్సవంగా జరుపుకొంటారు.

**ఆగస్టు 4**

❖ క్రీ.శ. 1967లో నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాల్వలను ఇందిరాగాంధీ ప్రారంభించారు.

❖ క్రీ.శ.1914లో ఓహియో (అమెరికా) రాష్ట్రంలోని క్లీవ్‌లాండ్ ప్రాంతంలో ప్రపంచంలోనే తొలిసారి విద్యుత్‌తో పనిచేసే ట్రాఫిక్ సిగ్నళ్లను ఏర్పాటు చేశారు.

**ఆగస్టు 5**

❖ క్రీ.శ. 1906లో జాతీయోద్యమ భావాలను పెంపొందించేందుకు సర్ అరవిందో పశ్చిమబెంగాల్‌లో 'వందేమాతరం' పత్రికను స్థాపించారు.

**ఆగస్టు 6**

❖ క్రీ.శ. 1906లో బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమంలో భాగంగా కలకత్తాలోని పార్సీబగాన్ కూడలిలో భారతదేశపు తొలి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఆ జెండా పై భాగంలో వికసించిన 8 పద్మాలు, మధ్య భాగంలో దేవనాగరి భాషలో రాసిన 'వందేమాతరం' అనే పదాలు, కింది భాగంలో సూర్యచంద్రుల బొమ్మలూ ఉన్నాయి.

## బాప్టిస్ట్ సంఘాల్లో.. లొల్లికి కారణం?

శ్రీకాకుళం జిల్లా బాప్టిస్ట్ చర్చ్ గొడవ గత 'క్రైస్తవనాడు'లో వచ్చింది. వారు గత గుడ్‌ఫ్రైడే ఆరాధనను చర్చ్‌లోగాక రోడ్డుపై జరుపుకున్నదీ విదితమే. ఆ సంఘంలో గొడవలు కాస్త సమసినట్లే వినబడుతోంది. ఇక విజయనగరంలో ఈమధ్యకాలంలో వివాదాల ఊసేలేదు. అందుక్కారణం - అక్కడున్న బాప్టిస్టు నాయకులు, పెద్దలు తుదకు విశ్వాసుల ఆలోచనా ధోరణేనని వింటున్నాం. సంఘాల్లో సమస్య రావడమే ఆలస్యం తగువిధంగా వారు స్పందించి సమస్యలను దూరం చేసుకుంటూ ముందుకు సాగుతున్నది కనబడుతోంది. ఇది మిగతా గొడవలు పడే సంఘాల వారికో మాదిరన్నది అక్కడున్న ఇతర డినామినేషన్ల క్రైస్తవుల మాటల్లో వినబడుతుంది.

**గాజువాక బాప్టిస్ట్ చర్చ్ :**

విశాఖలోనైతే అటు గాజువాక బాప్టిస్ట్ సంఘంలోను, ఇటు కంచరపాలెంలోనున్న ఎయిర్‌పోర్ట్ చర్చ్‌లోను విశ్వాసులు రెండుగా విడిపోయినట్లు కనిపిస్తోంది. గాజువాకలోనైతే ప్రస్తుతం స్త్రీల ఆధిక్యత కనబడి ఆరాధన వారి ఆధ్వర్యంలోనే జరుగుతుంది. అది అయిన వెంటనే రెండో వర్గానికి చెందిన వారు మరోసారి ఆరాధన జరుపుతున్నారు. గొడవలు సద్దుమణిగే విధానమేదీ జూలై ఆఖరునాటికి కనబడడం లేదంటున్నారు ఆ యా సంగతులు విన్నవారు. ఈ సంఘంలో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునే అవకాశం ఇప్పట్లో లేనట్లేనన్న మాటలు గాజువాకలోగల ఇతర డినామినేషన్ల వారి చర్చల్లో దొర్లుతున్నాయి.

**ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్ :**

గత కాలంలో ఇటువంటి పరిస్థితులు సంఘంలో చూడలేదంటున్నారు కొందరు విశ్వాసులు. సంఘంలోకి పోలీసులు రావడం, ఇరు పక్షాలతో గొడవలు జరక్కుండా చూడ్డం మేమెన్నడూ చూడలేదన్న విశ్వాసులూ ఈ సంఘంలోనున్నారు. ఆధిపత్యపోరులో సంఘ నాయకులు కోర్టు మెట్లెక్కారనీ తెలుస్తోంది.

సంఘ సెక్రటరీగా గత దశాబ్ద కాలంగా సేవలందిస్తున్న రెవ.ఎం.పి.సాల్మన్ రాజు దిగిపోతే చాలన్నది ఓ వర్గం వారి వాదన. అందుకోసం వారు అన్ని రకాల ప్రయత్నాలూ చేస్తున్నారని వింటున్నాం. సంఘ ఎన్నికలు రహస్య బ్యాలెట్ విధానంలో జరగాలని వారు కోరుతున్నారు. అదొక్కటే వారి ముఖ్య అజెండాగా చెబుతున్నారు కొందరు విశ్వాసులు. దానికి ప్రస్తుత పాలక వర్గం అంగీకరించట్లేదన్నది వారి వాదన. ప్రస్తుత సెక్రటరీగా సేవలందిస్తున్న రెవ.ఎం.పి.సాల్మన్ రాజు నూతన ఆలయ నిర్మాణ సమయంలో అవకతవకలకు పాల్పడ్డారన్నది మరో అభియోగం. అలాగే వారి కుమారున్ని వెనకేసుకొంటూ ఆయనకు సంఘంలో జీతభత్యాలిస్తున్నారనీ చెప్పుకొంటున్నారు. ఇలా కొన్ని కారణాలవల్ల మేము ఎలక్షన్లు కోరుతున్నామన్నది వారి వాదనగా వినబుతోంది. విషయం కోర్టులో ఉన్నట్లు వింటున్నాం. వీరి వాదనలను గురించి వింటున్న వారందరూ ఏం జరగనుందాయని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నది బహిరంగ రహస్యం.

ఈ విషయాలను గురించి ప్రస్తుత పాలకవర్గ స్పందనపై విశ్వాసుల్లో చర్చలు ఈ విధంగా జరుగుతున్నాయి...

రెవ.ఎం.పి.సాల్మన్ రాజు రెండేండ్లకోసారి సంఘ పెద్దల నియామకానికి సుముఖంగా ఉన్నారు. అందుకు తగ్గట్లే ప్రతీ రెండేండ్లకోసారి విశ్వాసులు సంఘంలో 'చేతులు పైకెత్తి' తమకు పెద్దలను ఎన్నుకునేవారు. అలాగే ఈసారీ ఎన్నుకొనేందుకు సంఘ కట్టుబాటు ప్రకారం మూడు ఆదివారాలు ఎనౌన్స్‌మెంట్ జరగకుండా అడ్డుకున్నారు ప్రత్యర్ధి వర్గం వారు. అయినా, గతంలో ఎన్నుకున్నట్లే సంఘస్తులు చేతులు పైకెత్తి ఎవర్ని ఎన్నుకొంటారో వారే నాయకులు అయ్యేందుకు మాకే అభ్యంతరమూ లేదంటోంది ప్రస్తుత పాలక వర్గం. ఇక తనపై ఎదుటి వారు చేసిన ప్రతి అభియోగానికి జవాబివ్వడానికి కావాల్సినన్ని ఆధారాలను సంఘం ఎదుట చూపగలనంటున్నారు రెవ.ఎం.పి.సాల్మన్ రాజు.

ఏదేమైనా సంఘంలో జరుగుతున్న పరిణామాలు ఎవరికీ క్షేమకరం కావంటున్నారు ఈ విషయాలను వింటున్నవారు. రాబోవు రోజుల్లో ఇటు 'ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్' అటు గాజువాక 'యునైటెడ్ బాప్టిస్ట్ చర్చ్'లో జరుగుతున్న వివాదాలు ఎలా సమసిపోనున్నాయో వేచి చూడాల్సిందే!

## ఆలిండియా.. అంటూ బయల్దేరుతున్న నాయకులు?

**'ఆ**లిండియా... ' అంటూ రకరకాల పేర్లతో క్రైస్తవుల్ని, క్రైస్తవులుగా చర్చిల్లోనున్న ఎస్సీలను ఉద్ధరిస్తామంటూ బయల్దేరే వారి చిత్తశుద్ధిని శంకిస్తున్నారెందరో!


సంఘాల్లో రకరకాల పేర్లతో దండుకొంటున్న వర్గాలూ ఉన్నాయి. ఈ వర్గాలు క్రైస్తవ్యానికి మేలు చేస్తామంటూ అందుకవసరమయ్యేవి కొనాలంటూ ప్రతీనెలా తమకు ఇంత మొత్తం కేటాయించాలని కోరుతుంటారు.. ఇచ్చిన వారి దగ్గర్నుంచి తీసుకొంటుంటారు. కానీ, వీరు చేసే సేవలు వీరికి డబ్బులిచ్చే సంఘాలకూ అనేకచోట్ల తెలియవు. ఇలా ఇంటింటా, సంఘాల్లో దండుకొనే బ్యాచ్‌ల్లో ఉన్నవారిలో కొందరి ఠీవి చూస్తే ఆశ్చర్యమనిపించక మానదు. వారి ఇండ్లు, వస్తు వాహనాదులు చూపరులకు ఆశ్చర్యం కలిగిస్తుంటాయన్న గుసగుసలు పాస్టర్లు, విశ్వాసుల్లో మొదలయ్యాయి.

రకరకాల సేవల పేరట నెలానెలా దండుకొంటూ తమ పబ్బం గడుపుకునే వారి ఆస్తులను గురించి అడిగితే మాత్రం.. మా శ్రీమతి ఉద్యోగంవల్లేనని ఒకరు, మా అత్తయ్య తరపున వచ్చిందేనని మరొకరు ఇలా తలోరకంగా చెబుతూ మభ్యపెట్టజూస్తుంటారు. కొందరిండ్లలోనైతే పెద్ద వ్యాపారస్తులు, రిస్కులోనున్న ఉన్నతోద్యోగుల ఇండ్లలో కనిపించే ఖరీదైన కుక్కలు దర్శనమిస్తుంటాయి. వాటి పోషణ ఎలా అన్నది ఆ దేవునికే ఎరుక!

ఇలాంటి విషయాలు విన్నవారిక నిజమనిపించకపోవచ్చు గాని తరచి చూస్తే అవన్నీ నిజాలేనన్నది నిరూపితమవుతుందంటున్నారు ఆ యా ప్రాంతాల్లో సంఘాలు నడిపే పాస్టర్లు. ఇలాంటివన్నీ వింటున్న మాకు అలాంటి సేవకులను గురించి మరికాస్త వివరంగా తెలుసుకొని మిగతా వారికి వారిని పరిచయం చేయాలనిపిస్తోంది. అదెంత దూరంలోనో లేదని అతి త్వరలో అలాంటి సేవకుల(?)ను బట్టబయలు చేస్తాం. మీకిలాంటి వివరాలు తెలుసున్నా, అలాంటి సేవకులు మీ దృష్టిలో పడినా 'క్రైస్తవనాడు'కు తెలపాలని కోరుతున్నాం. అందరి ప్రయోజనం కోసమే మా ఆరాటం. అందుకే మా ఈ పోరాటం. మాకోసం మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు - బ్రదర్ వైకెయార్.

### యేసు కు సాదృశ్యం ఇదా?!

సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం,
దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు.
కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు.
సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే
మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి
విలువేంటన్నది పరిశుద్ధ గ్రంథం పట్టున్నవారి మాట.
అలా చూపుతూ బోధించు వారికి
అది తెలిసేదెన్నడో?





## పరిశుద్ధాత్మ అంటే పావురమా?!

పరిశుద్ధాత్మున్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? పరిశుద్ధ గ్రంథంలో - "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం - బ్రదర్ వైకెయార్






# దురభిమాన పాపము

**'దురభిమాన పాపములలో పడకుండ నీ సేవకుని ఆపుము, వాటిని నన్ను ఏలనియ్యకుము. అప్పుడు నేను యథార్థవంతుడనై అధిక ద్రోహము చేయకుండ నిందారహితుడనగుదును. యెహోవా, నా ఆశ్రయదుర్గమా, నా విమోచకుడా, నా నోటి మాటలును నా హృదయ ధ్యానమును నీ దృష్టికి అంగీకారములగును గాక.'** – కీర్తన 19:13,14

ఇది భక్తుడైన దావీదు చేసిన అద్భుతమైన ప్రార్థన. దురభిమాన పాపమంటే తెలిసి బుద్ధిపూర్వకముగా చేసే పాపము. కొన్ని పనులు చేయకూడదు, విశ్వాసికి తగదని తెలిసినా దైవభయము లేకుండా పాపము చేయడమే దురభిమాన పాపము. దాని ద్వారా దేవుని ఉగ్రత నీ మీదికి నీ కుటుంబము మీదికి వస్తుందని తెలిసినా పాపము చేయడానికి తెగిస్తున్నావు. నాకు అన్నీ తెలుసు అనే గర్వము నీలో ప్రవేశించినప్పుడే ఇలాంటి పాపము చేస్తావు. పాపమని తెలిసినా ఆ పాపమును జయించలేక దానికి బానిసవైపోతావు. పాపము నిన్ను ఏలినప్పుడు, పాపము చేత జయింపబడుతున్నావు. అపవాది నీ మీద ఏలుబడి చేస్తున్నాడు.

దావీదు పాపము చేశాడు. అందుకే ఈ కీర్తనలో దురభిమాన పాపములో పడకుండ నీ సేవకుని ఆపు, వాటిని నన్ను ఏలనియ్యకుమని ప్రార్థిస్తున్నాడు. 2వ సమూయేలు 11వ అధ్యాయములో చూస్తే – రాజైన దావీదు సాయంకాల సమయములో రాజనగరు మిద్దె మీద నడుస్తున్నప్పుడు స్నానము చేస్తున్న ఒక అందమైన స్త్రీని చూసి మోహించి, ఆమెను గూర్చిన సమాచారమంతా దూతల ద్వారా తెలిసికుంటాడు. ఆమె వివాహిత అని ఆమె భర్త ఊరియా సైన్యములో ఉండేవాడని తెలిసికొని ఆమెను పిలిపించి ఆమెతో శయనిస్తాడు. తనది కాని వ్యక్తిని, పొరుగువాని భార్యను ఆశించి ఆమెతో పాపము చేస్తాడు. పాపము ఎప్పుడూ ఒంటరిగా రాదు. ఒక పాపము కప్పుకోవడానికి మరియొక పాపము చేయవలసి వస్తుంది. అది నీకు తెలియకుండానే నిన్ను ఊబిలోకి నెట్టుతుంది. దావీదు ఊరియా భార్యయైన బత్షెబతో పాపము చేసి ఆమె భర్తను చంపించి బత్షెబను భార్యగా చేర్చుకున్నాడు. దావీదు చేసిన వ్యభిచార పాపము నరహత్యకు దారితీసింది. దావీదు చేసింది యెహోవా దృష్టికి దుష్కార్యముగా ఉంది. కాబట్టి ప్రవక్త అయిన నాతానును దావీదు నొద్దకు పంపిస్తాడు.

**'అయితే ఈ కార్యమువలన యెహోవాను దూషించుటకు ఆయన శత్రువులకు నీవు గొప్ప హేతువు కలుగజేసితివి గనుక నీకు పుట్టిన బిడ్డ నిశ్చయముగా చచ్చునని దావీదుతో చెప్పి తన యింటికి వెళ్లెను.'** – 2 సమూ. 12:14,15

నాతాను ప్రవక్త వచ్చి దావీదును గద్దించడము, దావీదు బత్షెబకు జన్మించిన శిశువు మరణించడము, దేవుని ఉగ్రత, దావీదు మీదికి శిక్ష రావడము 2వ సమూయేలు 12వ అధ్యాయములో గమనిస్తాము. దావీదు ప్రవర్తన ద్వారా దేవుని నామము దూషించబడింది. నీ సత్ ప్రవర్తన ద్వారా దేవునికి మహిమ కలగాలి. దేవుని నామమునకు అపకీర్తి రాకూడదు. నీ ప్రవర్తన సరిచేసుకోవాలి. పాపము చేస్తే కఠినమైన శిక్ష వస్తుందని దావీదుకు తెలిసినా పాపము చేశాడు.

దావీదు దేవునియందు భయభక్తులు కలిగినవాడు. దేవుని హృదయానుసారుడు. దేవుడు దావీదును ఎంతో హెచ్చించాడు. గొఱ్ఱెలదొడ్డి నుండి పిలిచి సింహాసనము మీద కూర్చోబెట్టాడు. దేవుడు చేసిన ఉపకారమంతా దావీదు ఒక్క క్షణములో మరచిపోయి పాపము చేశాడు. పొరుగువాని భార్యను ఆశించడము, నరహత్య చేయడము పాపమని తెలిసినా పాపమునకు దాసుడై దేవుని శిక్షకు పాత్రుడయ్యాడు. సాతానుడు మోసగాడు. వాడు యుక్తితో నీ యొద్దకు వచ్చి నిన్ను పాపమునకు ప్రేరేపిస్తాడు. దేవుడు చేసిన మేలులన్నీ మరచిపోయేలా చేసి చేయరాని హేయ కార్యములను చేయిస్తాడు. దాని వలన వచ్చే చేదు ఫలమును నీవు అనుభవించవలసి వస్తుంది. దేవుడు పాపములను క్షమిస్తాడు. గాని పాపము చేయడము వలన వచ్చే చేదు ఫలము జీవితాంతము అనుభవించవలసి వస్తుంది. దావీదు బత్షెబతో పాపము చేసి, బిడ్డ మరణము చూసాడు. కన్న కుమారుడైన అబ్షాలోము తండ్రి మీద తిరుగబడుతున్నాడు. దావీదు జీవితమంతా యుద్ధము, పోరాటమే కనబడుతుంది. దావీదు అనేక సమస్యలు ఎదుర్కొన్నాడు. మరణ భయముతో పారిపోయి గుహలలో దాగియున్నాడు. దేవుడు దావీదు పాపము క్షమించాడు గాని పాపము యొక్క శిక్షగా చేదుఫలము జీవితమంతా అనుభవించాడు.



**డా. జాయ్ చెరియన్**
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైదరాబాద్)

**'మనము సత్యమునుగూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసిన యెడల పాపములకు బలి యికను ఉండదు గాని న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును.'** – హెబ్రీ 10:26,27

ఇలాంటి వాక్యములు చదివినప్పుడు నీకు దైవభయము కలగాలి. బుద్ధిపూర్వకముగా చేసే పాపములకు క్షమాపణ ఉండదు కావున పాపమును జయించుటకు దేవుని కృప, పరిశుద్ధాత్మ శక్తి కావాలని ప్రార్థించాలి. కొందరు మాకు దేవుడు తోడుగా ఉన్నాడు. దేవుడు మమ్మును ఎన్నుకున్నాడు. ఇంత సేవ చేస్తూ కొద్దిగా పాపము చేస్తే ఏమీ ఫర్వాలేదు. దేవుడు క్షమిస్తాడు. నన్ను శిక్షించడు ఎందుకంటే ఇది కృపాయుగమని అనుకుంటారు. ప్రియ విశ్వాసీ! ఇది కృపాయుగమే, దేవుడు నీ పాపమును క్షమిస్తాడు కాని పాపము యొక్క ఫలమును నిశ్చయముగా నీవు అనుభవించవలసిందే. దేవుని శిక్ష నీ మీదికి వస్తుందని తెలిసి పాపము చేయడానికి తెగించకు. కొన్ని పాపములు నిన్ను బలముగా పట్టుకొంటాయి. నీ ఆత్మీయ జీవితము పతనమైపోతుంది. పాపమునకు చోటివ్వకు. అది నిన్ను ప్రేరేపించినపుడు దేవుని సహాయముతో ప్రార్థనతో దానిని జయించాలి.

కొన్ని సంవత్సరముల క్రితం వార్తా పత్రికలో ఒక వార్త చదివాను. ఒక వ్యక్తి ఆఫీసు నుండి అలసిపోయి విశ్రాంతి తీసుకోవడానికి సమీపముగా ఉన్న ఒక పార్క్‌కు వెళ్లి ఒక బెంచి మీద కూర్చుని క్రింద ఉన్న నీళ్లలో కాళ్లు ఆడిస్తున్నాడట. ఆ నీళ్లలో దాగియున్న జలగ అతని కాలును పట్టి అతని శరీరములోని రక్తమంతా త్రాగేసింది. అతనికి నొప్పిగాని, స్పర్శగాని తెలియలేదు గాని కొంత సమయం తరువాత చనిపోయాడు. ఏమైందని ప్రక్కవారు వచ్చి చూస్తే జలగ అతని కాలును పట్టుకొని ఉంది. అలాగే కొన్ని పాపములు నిన్ను పట్టుకుంటాయి. నిన్ను మరణమునకు నడిపిస్తాయి. అందుకే నిన్ను ముంచివేసి పతనమునకు నడిపించే పాపములను యేసు నామములో వదిలిపెట్టి ఆయన సిలువ రక్త ప్రోక్షణ క్రిందికి వచ్చి పవిత్రులుగా మారిపోవాలి.

**'తన పొరపాటులు కనుగొనగలవాడెవడు? నేను రహస్యముగా చేసిన తప్పులు క్షమించి నన్ను నిర్దోషినిగా తీర్చుము.'** – కీర్తనలు 19:12

నీవు పరస్పరముగా అందరికి బాగానే కనబడుతున్నావు. అందరూ నిన్ను మెచ్చుకుంటున్నారేమో గాని నీ రహస్య జీవితము ఏలాగు ఉంది? నీవు రహస్యముగా చేసిన తప్పులు క్షమించి నన్ను నిర్దోషిగా చేయుమని ప్రార్థించు. ప్రోక్షింపబడిన హృదయములతో నిర్మలమైన మనస్సాక్షితో ప్రభువును ఎదుర్కోవాలి. దురభిమాన పాపములో పడకుండా నీ సేవకుని ఆపుము, రహస్యముగా నేను చేసిన తప్పుల నుండి నన్ను నిర్దోషిగా చేయుము అప్పుడు నేను యథార్థవంతుడనై నిందారహితుడనగుదును. నేను ఇలాగే పాపము చేస్తూ ఉంటే అధిక ద్రోహినైపోయి శిక్షకు పాత్రుడనవుతాను. కాబట్టి నన్ను ఆపివేయుమని భక్తుడు ప్రార్థిస్తున్నాడు. రోడ్డు మీద స్పీడ్ బ్రేకర్స్ పెడతాడు. ఎందుకంటే ప్రమాదములు జరుగకూడదని. అతి వేగముగా వెళ్లే వాహనములు స్పీడ్ బ్రేకర్ దగ్గర స్లో అయిపోతాయి. అలాగేననే నీ హృదయములో పాప ముంచుకొని వేగముగా ముందుకు వెళితే ప్రమాదము తప్పదు జాగ్రత్త! దేవుని వాక్యము, ప్రార్థన అనే స్పీడ్ బ్రేకర్స్ ద్వారా నిన్ను నీవు సరిచూచుకొని ప్రమాదము తప్పించుకోవాలి.

దేవుడు యథార్థ వంతులకు తోడుగా ఉంటాడు. నీ హృదయము లోపల బయట ఒకే విధముగా ఉండాలి. లోపల ఎదుటి వారి కీడు నాశిస్తు పైకి తియ్యగా మాట్లాడటము విశ్వాసికి తగదు. ఆయన అంతరంగములో సత్యము కోరుకొనే దేవుడు. నీవు శుద్ధమైన తలంపులు కలిగియుండాలి. దేవుడైన యెహోవా అబ్రాముతో –

**'నేను సర్వశక్తిగల దేవుడను; నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవై యుండుము. నాకును నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను.'** – ఆదికా. 17:1,2

దేవుడు నిన్ను ఆశీర్వదించి, అభివృద్ధి చెందించాలంటే నీవు సర్వశక్తిగల దేవుని సన్నిధిలో నిందారహితముగా నడుచుకోవాలి.

నా నోటి మాటలు నా హృదయ ధ్యానము నీకు అంగీకారముగా ఉండాలని దావీదు ప్రార్థన చేస్తున్నాడు. కొందరు ఉపవాస ప్రార్థనలో ఉన్నామంటారు గాని నాలుకను నియంత్రణలో ఉంచుకోరు. అతిగా మాట్లాడుతారు. లేని వార్తలు పుట్టిస్తారు. దైవభయము లేకుండా మంచి చెడు ఆలోచించకుండా నాలుక ద్వారా మాట్లాడటము వలన కుటుంబములు విచ్ఛినమవుతాయి. కాబట్టి మాట నోటికి రాకమునుపు మూడు ప్రశ్నలు వేసుకోవాలి. ఇది న్యాయమా? అవసరమా? సత్యమా? అని ఆలోచించి నీ నోరు తెరవాలి. నీ నోటి మాటలను బట్టి లోకము నిన్ను తీర్పు తీరుస్తుంది. నీ మాటల ద్వారా ఇతరులు ఆదరింపబడాలి గాని ఎవరికీ కీడు కల్పించకుడదు.

**'యెహోవాకు అసహ్యములైనవి ఆరు గలవు. ఏడును ఆయనకు హేయములు. అవేవనగా, అహంకారదృష్టియు కల్లలాడు నాలుకయు నిరపరాధులను చంపు చేతులును దుర్యోచనలు యోచించు హృదయమును కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములును లేనివాటిని పలుకు అబద్ధసాక్షియు అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడను.'** – సామెతలు 6:16–19

విశ్వాసులు యేసు రక్తములో కడుగబడినవారు. దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన స్వాస్థ్యము గనుక నోటి మాటలు హృదయధ్యానము ఎల్లప్పుడును దేవునికి అంగీకారముగా ఉండాలి. దేవునికి విరోధముగా ఉన్న ప్రతి ఆలోచనను చెరపట్టాలి. నీవు ఏమైతే ఆలోచిస్తావో అదే క్రియా రూపము దాల్చి నిన్ను నడిపిస్తాయి. అందుకే పౌలు భక్తుడు కొరింథీ సంఘమునకు ఈ విధముగా వ్రాస్తున్నాడు.

**'మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి మీరు సంపూర్ణ విధేయతను కనుపరచినపుడు సమస్తమైన అవిధేయతకు ప్రతిదండనచేయ సిద్ధపడి యున్నాము.'** – 2 కొరింథీ 10:5,6

నిన్ను పాడుచేసే పాపపు ఆలోచన నీకు కలుగగానే వెంటనే ప్రార్థన ద్వారా యేసు నామములో దానిని అణచివేయాలి. ఇంటిలో ఎలుకలుంటే అవి మనకు హాని కలిగిస్తాయని వాటిని ఎంతో ప్రయత్నించి పట్టుకొని చంపిస్తాము. అలాగే నీకు కీడు కలిగించే పాపము నిన్ను ప్రేరేపిస్తే ఆ ఆలోచనలను చెరపట్టాలి. పరిశుద్ధాత్ముడు ఎప్పుడూ నీతో మాట్లాడుతుంటాడు. ఇది మంచిది కాదు. ఈ పని నీకు తగదు. దీని ద్వారా నీకు కీడు వాటిల్లుతుంది అని నిన్ను హెచ్చరిస్తున్నప్పుడు ఆ స్వరమునకు లోబడి పాపపు తలంపులను ప్రతి నీచకార్యమును వదిలిపెట్టాలి.

ప్రార్థన : ప్రతి ఉదయము లేకగానే దేవా, నన్ను పవిత్రపరచు, నా నోటి మాటలు, నా హృదయ ధ్యానము నీకు అంగీకారముగా ఉండాలి. నేను దురభిమాన పాపములో పడకుండ నన్ను ఆపివేయి. నీ సన్నిధిలో నిందారహితముగా, యథార్థహృదయముతో నడుచుటకు సహాయము చేయి, నీ రక్తప్రోక్షణ క్రిందికి వస్తున్నాను. ఏ పాపము నన్ను లొంగదీసుకోకుండా నాకు సహాయము చేయుమని ప్రార్థించాలి. నీకు అయిష్టమైన ప్రతి తలంపును ఆలోచనను జయించి పవిత్రముగా జీవించుటకు నీ కృపాసహాయము దయచేయుమని ప్రార్థించాలి.

**'మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.'** –1యోహాను 1:9

హెచ్చరిక : హృదయములో గర్వము అహంకారము కలిగి నాకు అన్నీ తెలుసు, నేను రక్షింపబడి బాప్తిస్మము తీసుకున్నాను. దేవుడు నాకు తోడుగా ఉన్నాడు. నేను పాపము చేస్తాను, అడగడానికి నీవెవరు? అన్నీ చెల్లిపోతాయనుకుంటూన్నావా జాగ్రత్త! దేవుని వేటు నీ మీద పడుతుంది.

**'ఎన్ని సారులు గద్దించినను లోబడనివాడు మరి తిరుగులేకుండ హఠాత్తుగా నాశనమగును.'** – సామెతలు 29:1

అందుకే దైవభయము కలిగి పాపమునకు దూరంగా జీవించాలి.

Raj 'n' Raj's Charitable Trust

Regd. No. : 297/2016



రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ రి.నెం.: 297/2016

మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాదు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాదు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థన సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..
మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే.. - బ్రదర్ వైజయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

Website : rajnrajscharitabletrust.weebly.com
Email : rajnrajscharitabletrust@gmail.com




విదేశాల్లో తక్కువ ఖర్చుతో డాక్టర్ (యం.డి.) కోర్స్!

GOOD NEWS

For those who wants to study MBBS (MD) in Abroad

University tuition fee: Rs.17,30,000 (can be paid on installments)

Course : 5 1/2 Years

Admission Letters, visa, medical, embassy, ministry of external affairs documentation works and Flight Ticket: Rs. 1,00,000

Scholarship will be given for merit students.

Consultancy service charges Rs. 50,000 only

Please contact for immediate Admission and more details:
+91 9866 060 731, 9963700488, 7680866877

ADVT.

# విశాఖలో బ్లాక్ డే



ఆగస్టు 10వ, తేదీన విశాఖలో బిషప్ ఎం.ఎ.పాల్ ఆధ్వర్యంలో బ్లాక్ డే ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ కొల్లాబత్తుల వెంగళరావు పాల్గొనగా రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్ ముందుండి నడిపించడమేగాక ముగింపులో ప్రార్థనా ఆశీర్వాదాలు ఇచ్చారు. రెవ.డా. అనీల్‌పాల్ పర్యవేక్షణలో బ్లాక్ డేకి సంబంధించిన ముందస్తు కూడిక స్థానిక క్రైస్ట్ చర్చ్‌లో ఈనెల 5వ, తేదీన జరిగింది.



## విజయనగరంలో
# సేవకుల సదస్సు





రెవ.డా.పిరిడి పాల్

← సేవకుల సదస్సులో మాట్లాడుతున్న సంఘమిత్ర డా.ఆర్.ఎస్.జాన్, కుడివైపు బిషప్ ఫిలోమోన్



ప్రతినెల ఆఖరు మంగళవారంనాడు జరిగే సేవకుల సదస్సు రెవ.డా.పిరిడి పాల్ ఆధ్వర్యంలో వారి సంఘంలోనే జరిపారు స్థానిక కాపర్లు. విజయనగరం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్.ఫిలోమోన్ కార్యక్రమాన్ని ఆద్యంతం ఓ క్రమంలో నడిపారు. హుద్ హుద్ తుఫాను తరువాత ఇకపై అటువంటి పరిణామాలు ఏర్పడినా తట్టుకొనే విధంగా సంఘాలుండాలని భావించి ఆనాటి నుండి ప్రతినెల ఉపవాస కూడికగా ఈ కార్యక్రమాన్ని జరుపుతున్నామని చెప్పారు. అప్పట్నుండి ఏకధాటిగా సాగుతున్న ఈ కూడికకు సంఘమిత్ర డా.ఆర్.ఎస్.జాన్ అన్నివిధాల వెన్నుదన్నుగా ఉంటూ ప్రోత్సహిస్తున్నారని వారాయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ మాట్లాడుతూ క్రైస్తవులకు ఎదురౌతున్న అనేక వ్యతిరేక సంఘటనలనుబట్టి అందరూ జాగ్రత్తకలిగి సేవచేయాలన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులెదురైనా చలించకుండా నిబ్బరం కలిగి ఉండాలన్నారు. ఏ సమయాన ఎటువంటి అవసరమొచ్చినా తానున్నాన్న ధైర్యాన్నిచ్చారు. రెవ.డా.పిరిడి పాల్ కార్యక్రమానంతరం పాల్గొన్నవారికి కొత్త బైబిల్స్ ఇచ్చారు. అందరికీ భోజనాలూ ఏర్పాటు చేసారు.

## బ్రదర్ డానియేల్ (తెలంగాణ) పాఠాలతో విశాఖలో
# సేవకుల సదస్సు



బ్రదర్ డానియేల్

**ఆరిలోవ, విశాఖపట్నం :** స్థానిక బెతెస్థా చర్చ్‌లో పాస్టర్ జాన్ మోజెస్ ఆధ్వర్యంలో సేవకుల సదస్సు జరిగింది. తెలంగాణ ప్రాంతానికి చెందిన బ్రదర్ డానియేల్ ఈ సదస్సులో సేవకులకు తర్ఫీదునిచ్చేందుకు వచ్చారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ సదస్సులో సేవకులకు పాఠాలు నేర్పారు. ఛార్టలపై వాక్యాలను వ్రాయించారు. రెవ.జార్జిబాబు, పాస్టర్ జె.స్టీవెన్ తదితరులతోబాటు స్థానిక పాస్టర్లు ఈ సదస్సులో పాల్గొన్నారు.





Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.